


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 29, నవంబర్ 2022 | 16 పేజీలు








యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌పై సీఎం సమీక్ష

మిగులు విద్యుత్తే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

భూ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించి నట్లుగానే పరిహారం

బాధిత రైతులకు న్యాయం చేయాలని నిరసనలు, అరెస్ట్లు

అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు

# 2023 నాటికి విద్యుత్ ఇవ్వాలి

దామరచర్ల : ప్రభాతవార్త : యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుండి వచ్చే ఏడాది విద్యుదుత్పత్తి ప్రారంభం కావాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద రూ.30 వేల కోట్లతో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మిస్తున్న థర్మల్ ప్రాజెక్ట్ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సమగ్ర సమాచారాన్ని అధికారులు ఆయనకు వివరించారు. హైద్రాబాద్ నుండి హెలికాప్టర్‌లో నేరుగా ప్రాజెక్ట్‌కు చేరు కున్న ఆయనకు జెన్‌కో అధికారులు సిఎండి దేవులపల్లి ప్రభాకర్, డైరెక్టర్ అజయ్‌లు సాదరంగా స్వాగతం పలికారు. ముందుగా ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సుమారు రూ.30 వేల కోట్లతో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మిస్తున్న థర్మల్ ప్రాజెక్ట్ సమగ్ర సమాచారాన్ని అధికారులు ఆయనకు వివరించారు.





# మూసీ ఏటిపై బ్రిడ్జి.. నిర్మాణం పూర్తి

తగ్గిన 30 కిలోమీటర్ల దూరం

రూ.18 కోట్లతో గురజాల - మానాయికుంట బ్రిడ్జి

నెరవేరిన ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హామీ

శాలిగౌరారం, ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా నిత్యం రెండు మండలాల ప్రజల రాకపోకలు సాగించే గురజాల - మానాయికుంట బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి. వర్షాలకు, వరదలకు మూసీ నది దాటలేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. శాలిగౌరారం మండలం గురజాల, అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామాల మధ్య మూసీ ఏటిపై బ్రిడ్జి లేకపోవడంతో నానా అవస్థలు పడేవారు. వర్షాకాలంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మూసీ ఏటిలో నడుము లోతు నీళ్లలో మహిళలు, విద్యార్థులు వెళ్లలేక నానా తిప్పలు పడేవారు. శాలిగౌరారం నుండి అడ్డగూడూరు మండలం మానాయికుంట మీదుగా తిరుమలగిరికి వెళ్లాలంటే 30 కిలోమీటర్లు దూరం వర్షాకాలంలో మూసీ ఏటిలో నీరు రావడం ద్వారా బ్రిడ్జి లేకపోవడంతో నకిరేకల్, సూర్యాపేట మీదుగా తిరుమలగిరికి వెళ్తే 80 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. బ్రిడ్జి నిర్మాణంతో దూరం తగ్గిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా



# మంజూరుకు నోచని మధ్యాహ్న భోజన బిల్లులు

ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్న ఏజెన్సీలు

నడిగూడెం, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక బిల్లులు మంజూరు కాకపోవడంతో ఏజెన్సీల సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనానికి సంబంధించి బిల్లులు బకాయి పడడంతో ఏజెన్సీలకు తిప్పలు తప్పడం లేదు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు



సంబంధించి భోజన పథక బిల్లులు మంజూరవుతున్నాయి. 9, 10 తరగతుల విద్యార్థుల భోజన పథక బిల్లులు ఈ ఏడాది జూన్ నుండి ఇంత వరకు విడుదల కాకపోవడంతో ఏజెన్సీల సభ్యులు అప్పులు తెచ్చి పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. 1 నుండి 8 తరగతి భోజన పథక బిల్లులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 9, 10 తరగతుల భోజన పథక బిల్లులు

# 2023 నాటికి విద్యుత్ ఇవ్వాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పనుల పురోగతిపై ప్రతి అంశాన్ని నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి ఆల్ట్రా మెగా ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, యర్రబెల్లి దయాకర్‌రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పరిశీలించారు. సిఎం కెసిఆర్ ప్రాజెక్ట్ వివరాలు అడిగి తెలుసుకునా న్నరు. ఇటీవల జాతీయ హరిత ట్రిబ్యునల్ ప్రాజెక్ట్ వలన పర్యావరణానికి ఇబ ్బంది కలుగుతుందా అంటూ నివేదిక కోరిన నేపథ్యంలో నివేదిక ఇచ్చిన అనంతరమే పనులు చేపట్టాలంటూ పేర్కొనడంపై (ఎన్‌జిటి) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి అందజేసిన నివేదిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 450 అడుగుల ఎత్తులో నిరి ్మంచిన బాయిలర్‌ను లిఫ్ట్‌లో వెళ్లి పరిశీలించారు. ఈఎస్‌పి, నీటి నిల్వ రిజర్వాయర్, బూడిద నిల్వ పాయింట్, రైల్వే లైన్ పనుల పురోగతిపై అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం జెన్‌కో నిరా ్మణ సంస్థ బిహెచ్‌ఇఎల్ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్లాంట్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని, ఎక్కడా రాజీ పడవద్దని ముఖ్యమంత్రి అన్నారు. ప్లాంట్ అవసరాలకు కనీసం 30 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా, నీటి నిల్వలు, బూడిద ప్లాంట్ల ఏర్పాటు తదితర అవసరాలను ముందు చూపుతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్ట్, అద్దంకి హైవేను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్లాంట్ నిర్మాణం చేపట్టామన్నారు. సిబ్బందికి అవసరమైన క్వార్టర్స్ నిర్మాణం కోసం, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్‌లో సోలార్ పవర్ ప్లాంట్ ఏరా ్పటు





చేసేందుకు మరో 00 ఎకరాలు ప్రత్యేకంగా సేకరించాలని సూచించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, సూపర్ మార్కెట్, కమర్షియల్ కాంప్లెక్స్, హాస్పటల్, స్కూల్, మలీ ్టప్లెక్స్ తదితర అత్యాధునిక సదుపాయాలు సిబ్బందికి అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దామరచర్ల హైవే నుండి ప్లాంట్ వరకు ఫోర్‌లైన్ సిసి రోడ్డు ఏర్పాటుకు మంజూరు చేయాలని సిఎం కార్యదర్శి స్మితాసబర్వాల్‌ను ఆదేశించారు. కరోనా వలన రెండు సంవత ్సరాలు వృధాగా గడిచిపోయాయని లేకపోతే అనుకున్న సమయానికే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమయ్యేదని సిఎండి ప్రభాకర్‌రావు ముఖ్యమంత్రికి వివరించగా నిర్మాణం పనులపై జెన్‌కో, బిహెచ్‌ఈఎల్ అధికారులను కెసిఆర్ అభినందించారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించి నట్లుగానే పరిహారం అందజేయాలని, అనుకున్న సమయానికే వచ్చే ఏడాది తొలి దశ ఉత్పత్తి, డిసెంబర్ నాటికి రెండవ యూనిట్ ద్వారా ఉత్పత్తి ప్రారంభించేలా పనులు వేగిరం చేయాలని సూచించినట్లు సమాచారం. అనంత రం స్థానిక సమస్యలపై ప్రజా ప్రతినిధులు, నాయకులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి పరిష్కారం చర్య లు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంసి.కోటిరెడ్డి, జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎంపి బడుగుల లింగయ ్యయాదవ్, ఎమ్మెల్యేలు నోముల భగత్, రవీంద్రనాయక్, కంచర్ల భూపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, గాదరి కిశోర్, సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ్య జూలకంటి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ నరి ్సంహరావు, ఆర్థిక శాఖ ప్రత్యే ్యక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జడ్‌పి చై ర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, దీపిక, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీ నివాస్ గుప్త, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిరసనలు, అరెస్టులు...

– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ సహా పలువురి అరెస్ట్ మండలంలోని యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ పనులను సిఎం కెసిఆర్ రాక సందర్భంగా బాధిత రైతుల పక్షానజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ నిరసన కార్యక్రమం చేపట్టారు. పర్యటన సందర్భంగా ముందుస్తుగానే కాంగ్రెస్ నాయకులను తెల్లవారుజామునే అరెస్టులు చేసినప్పటికీ శంకర్‌నాయక్ వారికి చిక్కకుండా ముఖ్యమంత్రి ప్లాంట్ వద్దకు చేరుకునే సమయానికి దామరచర్ల, అడవిదేవులపల్లి మండలపార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, బాలునాయక్‌లతో కలసి బాధిత రైతులతో పెద్ద ఎత్తున పా ్లంట్‌కు చేరుకునేందుకు రావడంతో గుర్తించిన పోలీసులు వీర్లపాలెం వద్దనే వారిని అడ్డుకున్నారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ శంకర్‌నాయక్‌ను అదుపులోకి తీసుకొని తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌కు, మిగిలిన వారికి అడవిదేవులపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరంశంకర్‌నాయక్ మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణం కోసం విలువైన తమ భూములను ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించకుండా ఆఫీస్‌ల చుట్టూ తిప్పించుకుంటున్నారని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇతర ప్రాంతాల నుండి ఉద్యోగులను దిగుమతి చేసుకొని స్థానికులకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు. యువకులకు ఐటిఐ నెలకొల్పి శిక్షణ ఇవ్వడంతోపాటు ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పించాలని, రైల్వే లైన్‌లో భూములు కోల్పోయిన వారికి పరిహారం అందించడంతోపాటు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ గోడును వెళ్లబోసుకునేందుకు వచ్చిన రైతులపై పోలీసులతో అడ్డుకోవడం ఎంత వరకు నా ్యయమని ప్రశ్నించారు. అర్ధరాత్రి ఇండ్ల మీదపడి పోలీసులు అరెస్టులు చేస్తూ అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ప్లాంట్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి కనీసం మీడియాను కూడా అనుమతించకపోవడంతో కొందరు బాధిత రైతులు ప్లాంట్ ఎదుట బైఠాయించడంతో వారిని పోలీసులు ఈడు ్చకెళ్లి వాహనాలలో స్టేషన్‌కు తరలించారు.

### పోలీసుల అత్యుత్సాహం ..

సిఎం పర్యటన సందర ్భంగా బందోబస్తు ఏర్పాటులో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మీడియాను అనుమతించకపోవడమే గాక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను కూడా తీవ్రంగా ప్రతిఘటించడంతో ఒకదశలో తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కలగజేసుకొని పరిమిత సంఖ్యలో ప్రజాప్రతినిధులను, నాయకులను లోనికి తీసుకు వెళ్లారు. ముఖ్యమంత్రి పర్యటన మొత్తం మీద ఒక్క మీడియా ప్రతినిధిని కూడా అనుమతించకపోవడం కొసమెరుపు. దీంతో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గేటు బయటే పడిగాపులు పడాల్సిన దుస్థితి నెలకొంది.

# మూసీ ఏటిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి

**(మొదటి పేజీ తరువాయి..)**

పాముకాటుకు గురైన వారు, గరి ్భణీలు, ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు, రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతూ ఏరు దాటే వాళ్లు. బ్రిడ్జి నిర్మాణం ద్వారా ఇబ్బందులు తొలగాయంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ప్రభుత్వం బ్రిడ్జిలు, రహదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మాణాలు చేపట్టింది. అందులో భాగంగానే గురజాల - మానాయికుంట గ్రామాల మధ్య ఉన్న మూసీ ఏటిపై బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తి చేసింది. ప్రభుత్వాలు, పాలకులు మారినాగానీ గురజాల - మానాయికుంట మధ్య ఉన్న మూసీ ఏటిపై బ్రిడ్జి చేపట్టలేకపోయారు. 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా మూసీ ఏటిలో నడుచుకుంటూ వెళ్తున్న ప్రజల కష్టాలను చూసి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా అప్పటి రోడ్డు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డిలు రూ. 18 కోట్లు నిధులను మంజూరు చేశారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో బ్రిడ్జిపై రాకపోకలను కొనసాగిస్తున్నారు. బ్రిడ్జి నుండి గురజాల రహదారి వరకు 600 మీటర్ల మేర వ్యవసాయ పొలాలు ఉన్నాయి. రైతుల భూమిని కొనుగోలు చేస్తే అ ప్రోచ్ పనులు పూర్తి అయ్యాయి. దీంతో ప్రయాణీకుల మార్గం సుగుమమైంది.

### అ ప్రోచ్ పనులు పూర్తి చేస్తా: డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, తుంగతుర్తి ఎమ్మెల్యే



ఎన్నికల ప్రచారంలో మూసీ ఏటిపై బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించా. బ్రిడ్జి నుండి గురజాల రహదారి వరకు రోడ్డు నిర్మాణం కోసం రైతులను ఒప్పించి త్వరలో అప్రోచ్ పనులు పూర్తి చేయిస్తా.

### ఇబ్బందులు తొలగాయి: పనికేర కమలాకర్, గురజాల



శాలిగౌరారం మండలం నుండి అడ్డగూడూరు, తిరుమలగిరికి వెళ్లాలంటే మూసీ నీళ్లలో వెళ్లేవాళ్లం. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సహకారంతో ఈ బ్రిడ్జి పూర్తి కావడంతో మా ఇబ్బందులు తొలగిపోయాయి.

# మంజూరుకు నోచని మధ్యాహ్న భోజన పథక బిల్లులు

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ బిల్లులు బకాయి పడడంతో ఏజెన్సీలు అయోమయంలో పడ్డారు. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ బిల్లులు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెను విషయంలో కూడా తేడా ఉంది. 1 నుండి 8వ తరగతి విద్యార్థులు ఒక్కొక్కరికి రోజుకు రూ. 6.35 ఖర్చు చేయాల్సి ఉంటుంది. బియ్యం మాత్రమే ప్రభుత్వం సరఫరా చేస్తుంది. మిగిలిన సరుకులను ఏజెన్సీలే సమకూర్చుకోవాల్సి ఉంటుంది.



అన్నంతో పాటు రోజు ఒక కూర, సాంబారు, వారంలో మూడు రోజులు గ్రుడ్లు విద్యార్థులకు అందజేయాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం చెల్లించే బిల్లులు కూడా సరిపోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. నిత్యవసరాల వస్తువులు, కూరగాయల ధరలు నింగినంటిన నేపథ్యంలో ప్రభుత ్వం చెల్లించే బిల్లులు సరిపోని పరిస్థితి నెలకొందంటున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రోజు రూ. 7.35లు వెచ్చిస్తున్నారు. వయసులో పెద్ద విద్యార్థులు కావడంతో ఒక్క రూపాయిని అదనంగా చెల్లిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని 2002లో ప్రవేశపెట్టారు. అప్పులు తెచ్చి పథకాన్ని నిర్వహించాలంటే ఇబ్బందిగా మారిందని ఏజెన్సీల సభ్యులు ఆవేదన చెందుతున్నారు. బిల్లులు మంజూరైనప్పటికీ తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే సరిపోతుందంటున్నారు. మధ్యలో ఏజెన్సీలను వదులుకోలేని పరిస్థితి నెలకొంది. బకాయిపడ్డ బిల్లులు రావేమోనని ఆందోళన చెందుతున్నారు. సెలవు దినాల్లో తప్పితే మిగిలిన రోజుల్లో నిత్యం మధ్యాహ్న భోజనాన్ని అందించాలంటే బిల్లులు రాక నిర్వహణ భారమవుతుందంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సిన భోజన పథక బిల్లులను వెంటనే విడుదల చేసి ఇబ్బందులను తీర్చాలని ఏజెన్సీల సభ్యులు కోరుతున్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవా యిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## అభివృద్ధి కట్టి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

*ఆలేరు టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో నగర పురపాక కార్యాలయం ముందు నాలుగవ వార్డు లో సమస్యలను పరిష్కరించాలని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, అధ్యక్షులు మోరిగాడి రమేష్ అధ్యక్షతన సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి నాలుగో వార్డు ప్రజలు సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం చేపట్టక పోవడం వలన ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు ఇళ్ల పక్కన నిలవడం వలన నీళ్లలో పందులు దిర్లి గుంతలై దుర్గంధ వాసన వెదజల్లుతుంది అని అన్నారు. దొమలు ఈగలు చేరి తినే ఆహార పదార్థాల పైన వాలి అనారోగ్యం పాలవుతున్నారని , వెంటనే సమస్యలు



పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎల్ రాములు, నాగిని అంజిరెడ్డి, సిట్టిమిల్ల వెంకటేష్ ,మార్గం వెంకటేష్, దుడుక గణేష్, గణగాని మల్లేశం,కటకం వెంకటేశు ,గట్టు శ్రీనివాసు, రేగొట్టి నరేందర్ ,మొరిగాడి కిష్టయ్య ,ముదిగొండ శ్రీకాంత్, వడ్డేమాన్ బాలరాజు, ఎలగందుల వెంకటేశు ,నల్ల ఎల్లయ్య ,మన్నే సంతోష్, ఫయాజ్ ,సొప్పదండి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట వాగు వద్ద పాలాభిషేకం

*రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:*



రాజపేట మండలం బేగంపేట గ్రామ సమీపంలోని కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 9.50 కోట్ల రూపాయలు మంజూరి చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం టిఆర్ఎస్ నాయకులు రైతులు రేణిగుంట బేగంపేట గ్రామస్తులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే గొంగిడి సునీత ఫ్లెక్సీ ఫోటోలకు పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట సర్పంచి పంబ కరుణాకర్, రేణిగుంట సర్పంచి బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్రామిరెడ్డి, ఉపసర్పంచి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీలత, బాలకృష్ణ,నీల బిక్షపతి ,జెల్ల బాలరాజు, శ్రీనివాసులు రెడ్డి, బోగ హరినాథ్ ,రమేష్, అంజయ్య, రాములు, చిన్న బాలస్వామి, నరేందర్, గణేష్ ,సత్యలక్ష్మి ,నీల లక్ష్మి, దూసరి శ్రీను ,స్వాతి ,చింతగారి లక్ష్మి ,సింగిరెడ్డి నాగమణి, మంత్రాల సుమన్, వినయ్, గుమ్మడి మహేందర్ ,తోట మల్లేశం, లింగం ,రాజేష్, రేణిగుంట పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గొర్రెలు వద్దు నగదు బదిలీ ముద్దు

*మద్దిరాల, నవంబర్ 28, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గొర్ల మేకల పెంపకం దారుల సొసైటీ అధ్యక్షుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నగదు బదిలీనీ ,తక్షణమే అమలు చేయాలని తేదీ 30 11 2022 ఉదయం 10 గంటలకు మద్దిరాల ఎక్స్ రోడ్ నందు జరిగే గొర్ల మేకల పెంపకం దారుల



ప్రథమ మండల మహాసభను జయప్రదం చేయవలసిందిగా మద్దిరాల మండల పరిసర ప్రాంత గ్రామ యాదవులందరికీ విజ్ఞప్తి చేశారు. యాదవ విద్యార్థులందరికీ ఉద్యోగం విద్య ఉపాధి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు యాదవులకు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని కోరారు. 18 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్క యాదవుడికి డీడీలు లేకుండా భేషరతుగా నగదు బదిలీ వారి ఖాతాలో ఒక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క గొర్రెల కాపరికి నెలకు 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలి వాటితో పాటు ప్రమాద బీమా లైఫ్ ఇన్సూరెన్స్ మెడికల్ ఇన్సూరెన్స్ ప్రమాదశాత్తు చని పోయిన యాదఉడికి రైతు భీమా లెక్క పది లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలిఅని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల లింగయ్య భూతం వీరయ్య కొమ్ము మల్లయ్య చెవిటి సురేషు కడబోయిన మల్లయ్య దగ్గుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీత పనివారాల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### తోట్ల ప్రభాకర్ గౌడ్

*నూతనకల్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

డిసెంబర్ 9,10వ తేదీలలో హైదరాబాదులోని మేడ్చల్ జిల్లా, పిర్జాదిగూడలో జరుగు తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని గీత పనివరాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గీతా పనివారాల సంఘం ఉద్యమ ఫలితంగా హర్రాజు విధానం రద్దయి, సొసైటీలు, టి ఎఫ్ టి లు సాధించటం కొరకు భూమి, త్రివిధ పనుల విధానం రద్దు, ఐదు లక్షల ఎక్స్గ్రేషియా, గీత కార్మి కులకు వృత్తి పెన్షన్లు, సాధించినప్పటికీ నేటికీ గీత కార్మికుల బ్రతుకు అస్త వ్యస్తంగా ఉందని కేంద్ర, రాష్ట్ర, గ్రామీణ, పట్టణ అభివృద్ధి పథకాలకు గుర్తింపు గృహ, వాహన, విద్య, వైద్య ప్రత్యేక పథకాలను గీత కార్మి కులందరికీ వర్తింపచేయాలని, గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలకు గీత కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసు బుచ్చయ్య, గాజబోయిన జనార్ధన్, బీసు లింగయ్య, బుచ్చయ్య, రామస్వామి, బి సు సాయమ్మ, పొన్నం వెంకన్న ,ముత్యం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా మాపు నాగరాజు

*రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:*

తెలంగాణ ఫార్మా అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ మెంబర్గా యాదాద్రి బువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజపేట మండలానికి చెందిన మాపు నాగరాజును నియమితులయ్యాడు. సోమవారం ఆయన మాట్లాడుతూ తను ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొలిపాక నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫార్మా సమస్యలపై తనవంతుగా పోరాడి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫార్మా అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు కొలిపాక నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 128వ రోజుకు చేరిన రిలే దీక్షలు

*నార్కట్‌పల్లి, 28 నవంబర్ ప్రభాతవార్త*

### అధికారులు నాయకులు పట్టించుకోరా అని అవేదన



అమ్మనబోలు గ్రామం మరియు పరిసర 14 గ్రామ పంచాయితీలతో కలిపి అమ్మనబోలును నూతన మండలంగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అమ్మనబోలు మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేప డుతున్న రిలే నిరాహార దీక్షలు 128వ రోజుకు చేరుకున్నా ప్రభుత్వానికి, నాయ కులకు, అధికారులకు తమ గోడు వినే తీరికే లేకుండా పోయిందని సమితి సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎండనకా, వాననకా తాము పోరాటం చేస్తున్నా తమను పట్టించుకోకపోవడం ఎంతో బాధను కలిగి స్తుందని వారు అన్నారు.

## జాతీయ గీతాన్ని, జెండాను గౌరవించాలి

*నార్కట్‌పల్లి, 28 నవంబర్ ప్రభాతవార్త*



స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నల్లగొండ,నార్కట్‌పల్లి జనగణమన కమిటీల ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో నిత్యజాతీయ గీతాలాపన 104 రోజులకు చేరుకున్న నేపథ్యంలో సోమవారం నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న జాతీయ జెండాను పట్టుకుని జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు.ప్రతి రోజు ప్రధాన కూడలిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, రోడ్డుపై వేళ్ళే వాళ్ళు, ఇంళ్ళలో ఉన్న వారు ప్రతీ ఒక్కరూ జాతీయగీతాలాపన జరిగే సమయంలో తమ పనులను ఆపి ఆ గీతాన్ని గౌరవిస్తూ ఆలపించి తమ దేశం పట్ల ఉన్న దేశభక్తిని చాటుకోవాలని, ఇదే సంస్కృతిని తమ పిల్లలకు అందించాలని అన్నారు.ప్రతిరోజు నిత్యజాతీయగీతాలాపన కార్యక్రమాన్ని ప్రధాన కూడలిలో నిర్వహించడం నిజంగా మన అదృష్టమని అన్నారు.ఆమె వెంట సుజాత, రమాదేవి, సంతోషి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

*ఆలేరు టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

ఆలేరు పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు అధ్యర్యంలో సోమ వారం వర్ధంతి వేడుకలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు,ఝాన్సీ రాణి, బర్మా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

*ఆలేరు టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు అధ్యర్యంలో సోమవారం వర్ధంతి పురస్కరించుకొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు,ఝాన్సీ రాణి, బర్మా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

*నార్కట్‌పల్లి, 28 నవంబర్ ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శనకు ముఖ్యమంత్రి కేసీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా నార్కట్‌పల్లి కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తం^లించారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించిన వారిలో నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్



రెడ్డి,వేముల సత్తయ్య,వెంకన్న, జెరిపోతుల భరత్,ఎస్‌కె సమ్మద్, ఐతరాజు వెంకన్న,దేవయ్య తదితరులు ఉన్నారు.

**పాస్పోర్ట్ పోయినది**

నేను మేడ నిరంజన్ రెడ్డి సన్నాఫ్ గోవిందరెడ్డి సూర్యాపేటలో ఇంటి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఉద్యోగరీత్యా వెళ్లే క్రమంలో నా యొక్క పాస్పోర్ట్ బైక్ నుండి జారి పడిపోయింది. కనుక ఎవరైనా నా పాస్పోర్ట్ నెంబర్ 3310388 దొరికినట్లయితే ఈ సెల్ నెంబర్‌కు: 9989122357 తెలియజేయగలరు.

## టియూడబ్ల్యూజేహెచ్ 143 సభ్యత్వ నమోదు

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్28,ప్రభాతవార్త:*

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయుడబ్ల్యూజేహెచ్-143) సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘం నాయకులు సోమవారం నాడు పిఏపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ నాయకులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్,పాష ఆద్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమన్ని మండలం కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు చేయడం జరుగుతుంది, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులుగా పనిచేసే ప్రతిఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు, సంఘంలో నమోదు పోందిన ప్రతి జర్నలిస్టులకు గుర్తింపు కార్డులతో పాటు రెండు లక్షల ప్రమాదభీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. సభ్యత్వం పొందిన సభ్యులు యూనియన్



బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిసెంబర్ నెలలో జరిగే జిల్లా మహసభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు గున్నెబోయిన నాగేష్, లోకసాని రాంరెడ్డి, దర్మాపురం శ్రీను, నాగరాజు, శిరసువాడ శ్రీను, బుద్దోజు గిరి, బుయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే

*నల్లగొండ టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక ఎన్‌జి కళాశాలలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే 132వ వర్ధంతిని సోమవారం టిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్, మైక్రోబయాలజి హెచ్‌వోడి నాగరాజు, టిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో అంటరానితనం, కుల నిర్మూలన కోసం పరితపించిన వ్యక్తి పూలే అని, సమాజంలో దిగువ కుల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని 1873, సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. ఈ సమాజంలో మహిళలు కూడా విద్యను కొనసాగించాలని మొట్టమొదటగా పూణెలో 1843లో బిదువాడేలో పాఠశాలను స్థాపించారని, ఆ పాఠశాలకు మొదటి ఉపాధ్యాయురాలిగా పూలే భార్య సావిత్రిభాయి పూలేను నియమించడం జరిగిందన్నారు. పూలే ఆశయాలను నేటి సమాజంలో యువత, విద్యార్థిలోకం అంతా కూడా స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి నాయకులు మహేష్, శివయాదవ్, మహేష్, నవీన్, లోకేష్, శివకుమార్, యశ్వంత్, శ్రవణ్, కార్తీక్, శరత్, మధు, గణేష్, గిరి, నరేష్, రాజు పాల్గొన్నారు.

## 30న యువ సమ్మేళనం

*నల్లగొండ టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త*

నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా ఈ నెల 30వ తేదీన పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో గల లక్ష్మీ గార్డెన్స్‌లో యువ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కురిమిళ్ల రాంప్రసాద్, జిల్లా కార్యదర్శి అలుగుబెల్లి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ యువ సమ్మేళనంలో అఖిల భారత సహ ధర్మజాగరణ ప్రముఖ్ ఏలే శ్యామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని జయప్రదం చేయాలన్నారు.

## జాతీయ స్థాయి తాంగ్‌తా పోటీలకు ఎంపికైన మర్రిగూడ వాసి

*మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేశం ప్రభావతిల కుమార్తె కట్కూరి సింధు ఇటీవల నాగర్‌కర్నూలులో జరిగిన జాతీస్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించింది. ఈ నెల 30వ తేదీన మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్‌లోని కోమల్ లంపక్ ఇండోర్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈమె గత కొన్ని నెలలుగా హైద్రాబాద్‌కు చెందిన కోచ్ వై. రాజు ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటుంది. రాబోయే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ఎంపిక అవుతుందని, జరిగే పోటీల్లో స్వర్ణ పతకం సాధిస్తుందని కోచ్ రాజు, ఆమె తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింధు హైద్రాబాద్‌లోని మర్రి లక్ష్మారెడ్డి కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. జాతీయ స్థాయి తాంగ్ తా పోటీలకు సింధు ఎంపిక కావడంతో మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయాలి

*మునగాల, నవంబర్ 28 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న 5వ విడత ప్రజా సంగ్రామ పాదయాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునేందుకు పోలీసులను ఉసిగొల్పడం భాదాకరమైన విషయమన్నారు. బిజెపి మండల కమిటీ పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజు తొందరలోనే ఉందని, కెసిఆర్‌ను గద్దె దించడానికి ప్రజలంతా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణలో బిజెపి అభివృద్ధి చెందకుండా అడ్డుకునేందుకు బిజెపి నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు వేముల వీరబాబు, కాసర్ల వినయ్, బెల్లంకొండ గోపి, వల్లోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులు ప్రభుత్వ పథకాలను
## సద్వినియోగం చేసుకోవాలి

*రామన్నపేట, నవంబరు28 ప్రభాతవార్త*

వికలాంగులు ప్రభుత్వం నుండి అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు సూచించారు. ఎన్.పి.ఆర్.డి ఆద్వర్యంలో నిర్వహించే జాతీయ మహాసభలకు సంబందించిన పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ వికలాంగులు మానసిక ధైర్యంతో ముందుకు పోవాలని, జిల్లాలో మహాసభలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, నాయకులు పిండిప్రోలు వెంకన్న నాగు నరసింహ, గోగికారి నర్సోజి, కన్నెబోయిన మంగమ్మ, గడ్డం వెంకటేశం, యాదయ్య, జయమ్మ, ప్రభుదాసు, కన్నెబోయిన సత్యనారాయణ, పున్న శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

*చండూరు రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

చండూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంగళవారం స్థానిక భవాని ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో పాటు ప్రజలు కూడా సమావేశంలో పాల్గొనవచ్చని, అందరూ ఆహ్వానితులేనని ఆమె తెలిపారు.

### రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన పాలవరం విద్యార్థులు

*అనంతగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త*

జిల్లా స్థాయి సైన్స్ చెకుముకి తెలుగు మీడియం విభాగం పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలవరం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## బార్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించండి

*కోదాడ రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త*



కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డికి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంత్రిని కలిశారు. కోదాడ లో సబ్‌కోర్టు ఏర్పాటుకు నిధుల మంజూరు, కోదాడ కోర్టు భవనం నిర్మాణా నికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీమ్, ప్రధాన కార్యదర్శి సిలివేరు వెంకటేశ్వర్లు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా పూలే వర్ధంతి



*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 28:*

మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అకురాతి అమృతయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాతం కృషి చేసిన అదర్శమైన సాంఘీక సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. అయన జీవిగన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని దేశంలో చైన్యవంతమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్ట్ చేయడం హేయమైన చర్య



*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 28:*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ నల్లగొండ జిల్లా పర్యటన నిమిత్తం యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అన్నారు. సోమవారం యువజన నాయకులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధ్యక్షునితో పాటు మైనార్టీ నాయకులు మజార్, జిల్లబోయిన విజయ్‌ముదిరాజ్, కాకునూరి శ్రీనివాస్‌గౌడ్, సురభి హరిబాబు, నకిరేకంటి సైదులు, కరెడ్ల నర్సింహ, లింగాల మహేష్, సాజిద్, మధు, రామాచారి, చెన్నబోయిన సతీష్ తదితరులు ఉన్నారు.

### అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన నాయకుడు



*పెద్దవూర, నవంబర్ 28 ప్రభాతవార్త:*

మహాత్మా జ్యోతిరావు పూలే అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన నాయకుడు అని కెవిపిఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యా కోసం ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దోరెపల్లి మల్లయ్య, దుబ్బ పరమేష్, ఊరే ప్రభాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

*రామన్నపేట, నవంబరు28 ప్రభాతవార్త*

మహాత్మ జ్యోతిరావు పూలే వర్దంతిని సోమవారం కాంగ్రేస్ పార్టీ నాయకులు పాతబస్టాండు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు అశోక్, పార్టీ పట్టణ అద్యక్షులు ఎం.డి జమీరుద్దీన్‌లు మాట్లాడుతూ వెనుకబడిన బడుగుబలహీన వర్గాల హక్కులను కాపాడడానికి, మహిళల అభివృద్ధికి కృషి చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలేనని తెలిపారు. సమాజంలో కులపరమైన వివక్షతలను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు పూలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఎజాజ్, మహ్మద్ మహబూబ్‌అలీ, గురుకు శివ, సంగిషెట్టి బాబు, మహ్మద్ ఇంతియాజ్, రాయిని అంజయ్య పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడిన చిట్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. సామ లక్ష్మీపాపిరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర, రావులగూడెం వెళ్లే దారిలో రూ. 2.31 కోట్లతో ఓపెన్ డ్రైనేజ పనులకు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి శంఖుస్థాపన చేశారు. దేశంలోనే ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అందరంగా అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, డీఈఈ మనోహార, మున్సిపల్ కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మెండే సైదులు, వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిల్వర్ మౌనిక శేఖర్, జిట్ట పద్మ, బొందయ్య, జమాండ్ల జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, జడల పూలమ్మ మల్లయ్య, రెముడాల లింగస్వామి, ఎండి మాకూర్, రుద్రవరం యాదయ్య, వరకాంతం, రాజిరెడ్డి, శీల సత్యనారాయణ, కాకులారం బొర్రెడ్డి, చిత్రకటి ప్రవీణ్, జిట్ట రమేష్, ఎండి ముబీన్, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి, కాలనీవాసులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

వడ్డెరులను బీసీ ఎ నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ మండల వడ్డెర సంఘం నాయకులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, చదువుకునే వడ్డెర విద్యార్థికి గురుకుల పాఠశాలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, వడ్డెర కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పనులు 20 శాతం ఈఎండి లేకుండా పనులు కేటాయించాలని, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి రూ. 20 లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పీట్ల దుర్గయ్య, మండల అధ్యక్షుడు గుంజ కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు ఒర్సు సైదులు, కార్యదర్శి పల్లపు ప్రశాంత్, కోశాధికారి పల్లపు పెంటయ్య, నాయకులు రూపం నర్సింహ, ఇరగదిండ్ల గణేష్, గుంజ వెంకటేష్, ఆలకుంట్ల రాజు, పీట్ల రమేష్, ఆలకుంట్ల నరసింహా, దుర్గయ్య, మహేష్, మోహన్, స్వామి, సత్తయ్య, పల్లపు అశోక్, గొలుసుల నరసింహా, గుంజ నరేందర్, శంకర్, రాజా, ఇద్దయ్య, గణేష్, ఆలకుంట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళాకు మంచి స్పందన

చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లా చిట్యాల కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ కమీషనర్ ఆదేశాల మేరకు సోమవారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నల్లగొండ జోన్ అధికారిణి వి. జ్యోతిర్మయి పర్యవేక్షణలో నిర్వహించిన ఫుడ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళాకు మంచి స్పందన లభించింది. వ్యాపారులు ఈ రోజు నిర్వహించినటువంటి లైసెన్స్ మేళాలో పాల్గొని వారి వ్యాపార అనుమతి పత్రాలైనటువంటి లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం పాల్గొని నమోదు చేసుకోవడం జరిగింది. ఈ రోజు జరిగిన లైసెన్స్ మేళాలో నల్లగొండ జిల్లాలోని చిట్యాల మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు, కూరగాయల వ్యాపారులు, ఆహార వ్యాపారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క వ్యాపారానికి సంబంధించిన అనుమతి పత్రాలను అనగా లైసెన్స్, రిజిస్ట్రేషన్ అప్లై చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యాపారులకు ఎగుమతి, దిగుమతులకు ప్రభుత్వం నుండి అనుమతి పత్రం ఉండాలని అందులో భాగంగానే మేళా నిర్వహించినట్లు తెలిపారు. లైసెన్స్ పొందడం ద్వారా ఆహార వ్యాపారానికి చట్టపరమైన ప్రయోజనాలను అందించవచ్చని చెప్పారు. లైసెన్స్ పొందిన వ్యాపారులందరూ కూడా ఫుడ్ సేఫ్టీ చట్ట పరిధిలోకి వస్తారని లైసెన్స్ పొందిన వారు వారి వ్యాపారాలకు సంబంధించి అన్ని లైసెన్సింగ్ రూల్స్ పాటిస్తూ ఆహార పరిరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాపారాలు జరపాలని సూచించారు. ఎవరైతే ఇప్పటికీ ఫుడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పొందని వారు తప్పనిసరిగా తక్షణమే తీసుకోవాలని లేకుంటే ఆరు నెలల జైలు శిక్షతో పాటు ఐదు లక్షల జరిమానా విధించబడుతుందని వ్యాపారులకు హెచ్చరించారు. మొత్తం 136 మంది ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు పాల్గొన్నారు. 80 అప్లికేషన్‌లు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, కళ్యాణ్, లతీఫ్, స్వరాజ్యం, శివ, వినోద్ పాల్గొన్నారు.

## క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ



నడిగూడెం, నవంబర్ 28 (ప్రభాతవార్త)

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన పిఇటి పల్లపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా శిక్షణ కొనసాగుతుంది. షాట్‌పుట్, లాంగ్ జంప్, 1600 మీటర్ల పరుగు పందెంకు సంబంధించిన ఈవెంట్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. నిత్యం ఉదయం రెండు గంటల పాటు, సాయంత్రం మరో రెండు గంటలు శిక్షణ ఇస్తూ అభ్యర్థులను ఈవెంట్స్‌కు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 8 నుండి వచ్చే జనవరి 5 వరకు ఈవెంట్స్ కొనసాగనున్నందున నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇస్తున్నారు. అభ్యర్థులు ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక అవ్వాలంటే ఈవెంట్స్‌లో కూడా ప్రతిభను చాటాల్సిన అవసరం, నైపుణ్యాలను ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఉచితంగా ఇచ్చే శిక్షణకు అభ్యర్థులు క్రమం తప్పకుండా హాజరవుతూ నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. నడిగూడెంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో క్వాలిఫై అయిన అభ్యర్థులు కూడా శిక్షణకు హాజరవుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా చిట్యాలలో కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసి ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, చేపూరి యాదయ్యలు అన్నారు. అరెస్టు అయిన వారిలో కందాటి రమేష్‌రెడ్డి, గంగారపు గణేష్, బోడ శ్రీను, జనపాల నరేష్, ఎడ్ల మహలింగం, పబ్బు జగదీష్, పంగరెక్క జగదీష్, ముప్ప ముత్తిరెడ్డి, దాసరి వెంకన్న, దాసరి శ్రీనివాస్, కర్రె శంకర్, రైల్వే మల్లేష్, కూరాకుల అశోక్, గండమళ్ల రాములు, దూదిమెట్ల సైదులు, జిట్టా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు పూలే



కోదాడ టౌన్, నవంబర్ 28 (ప్రభాతవార్త)

కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్‌పూలే అని ఎంపిపి కవితారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు, దళితులకు పాఠశాలలను ప్రారంభించిన తొలి భారతీయుడు మహిళా విద్య కోసం ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట మధు, వంటిపులి రమా శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం, నాయకులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ముస్తఫా, సంగిశెట్టి గోపాల్, చింతల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి



కోదాడ రూరల్, నవంబర్ 28 (ప్రభాతవార్త)

వడ్డెర కులస్తులను న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన వడ్డెర కులస్తులను బిసి జాబితా నుండి తొలగించి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, పాలకమండలిని నియమించి వడ్డెర కార్పోరేషన్‌కు రూ.1000 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో వడ్డెరులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టర్‌లకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈఎండి లేకుండా పనులు కేటాయించడంతో పాటు ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు చింతల నాగేశ్వరరావు, చింతల లింగయ్య, వంటిపులి శ్రీను, పల్లపు నారాయణ, బండ్ల దాసు, ఉప్పతల మంగేశ్వరరావు, పల్లపు శ్రీను, పల్లపు గురుస్వామి, గుంజా సతీష్, పందిబోటు రాములు, వెంకటనర్సయ్య, ఈశ్వర్, రాజేష్ పాల్గొన్నారు.

## నిరంకుశ విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వం

నడిగూడెం, నవంబర్ 28 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలను విస్మరించి నిరంకుశ విధానాలకు పాల్పడుతుందని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. ప్రజా సంగ్రామ పాదయాత్రకు వెళ్తున్న బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ఎవరైనా పాదయాత్రలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. టిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపిస్తున్నాయని బిజెపి నాయకులు ఎక్కడ కార్యక్రమాలు చేపట్టినా అణచివేత చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అదును చూసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## పోలీస్ పహారాలో నర్సింహులగూడెం

మునగాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

పలు కేసుల్లో ఎ2 నిందితుడిగా ఉన్న మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన జలీల్ మృతి చెందడంతో గ్రామంలో సోమవారం పోలీస్ పహారా చేపట్టారు. ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పహారా నిర్వహించారు. గ్రామంలో ప్రజలు గుమికూడకుండా, ఎలాంటి ఘర్షణలు, అలజడులు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు

# రైతులు ఐక్యమైతే మోదీ ప్రభుత్వం పతనం ఖాయం




*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

పారిశ్రామికవేత్తలకు, కార్పోరేట్లకు, భూస్వాములకు లబ్ధి చేకూర్చే విధానాలను అనుసరిస్తూ రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని ప్రధాని మోదీ ధ్వంసం చేస్తున్నారని ఎఐకెఎస్ సహాయ కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్ ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభ సందర్భంగా రెండవ రోజు మల్లు స్వరాజ్యం నగర్, మాలి పురుషోత్తంరెడ్డి, గొర్ల ఇంద్రారెడ్డి ప్రాంగణంలో జరిగిన మహాసభలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జెండాను ఎఐకెఎస్ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి రైతు సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మహాసభలకు వివిధ జిల్లాల నుండి 800 మంది రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, ముఖ్యంగా రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం అచ్చేదిన్ నినాదంతో ప్రజలను మోసగిస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు బడ్జెట్ నుండి నిధులు కేటాయించి నష్టపరిచారని అంచనా వేసి చెల్లించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమాను 18-59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులకు భీమా ప్రీమియంను ప్రవేశపెట్టిందన్నారు. సదరు భీమా ప్రీమియాన్ని 70 సంవత్సరాల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు జరపాలన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత ్వం గిట్టుబాటు ధర ఇవ్వాలని పేరొ ్కన్నారు. రైతు రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను రైతులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంబానీ, అదాని వంటి బడా కార్పోరేట్ వ్యక్తులకు లక్ష కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. సంపద సృష్టించే రైతులు, కౌలు రైతులను విస్మరించి దేశ సంపదను కొల్లగొట్టే వారికి మోదీ ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసి పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతుందన్నారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సదుపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, కందాల ప్రమీల, దండ వెంకటరెడ్డి, శెట్టి వెంకన్న, వల్లపు వెంకటేష్, హన్నన్ మొల్ల, సారంపల్లి మల్లారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, తీగల సాగర్, బొంతల చంద్రారెడ్డి, బండ శ్రీశైలం, మూడు శోభన్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ఏటిపై పూర్తి అయిన బ్రిడ్జి నిర్మాణం

### తగ్గిన 30 కిలోమీటర్ల దూరం
### రూ. 18 కోట్లతో గురజాల - మానాయికుంట బ్రిడ్జి
### నెరవేరిన ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హామీ

*శాలిగౌరారం, నవంబర్ 28 ప్రభాతవార్త*

ఎన్నో ఏళ్లుగా నిత్యం రెండు మండలాల ప్రజల రాకపోకలు సాగించే గురజాల - మానాయికుంట బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి. వర్షాలకు, వరదలకు మూసీ నది దాటలేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. శాలిగౌరారం మండలం గురజాల, అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామాల మధ్య మూసీ ఏటిపై బ్రిడ్జి లేకపోవడంతో నానా అవస్థలు పడేవారు. వర్షాకాలంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మూసీ ఏటిలో నడుము లోతు నీళ్లలో మహిళలు, విద్యార్థులు వెళ్లలేక నానా తిప్పలు పడేవారు. శాలిగౌరారం నుండి అడ్డగూడూరు మండలం మానాయికుంట మీదుగా తిరుమలగిరికి వెళ్లాలంటే 30 కిలోమీటర్లు దూరం వర్షాకాలంలో మూసీ ఏటిలో నీరు రావడం ద్వారా బ్రిడ్జి లేకపోవడంతో నకిరేకల్, సూర్యాపేట మీదుగా తిరుమలగిరికి వెళ్తే 80 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. బ్రిడ్జి నిర్మాణంతో దూరం తగ్గిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా పాముకాటుకు గురైన వారు, గర్భిణీలు, ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు, రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతూ ఏరు దాటే వాళ్లు. బ్రిడ్జి నిర్మాణం ద్వారా ఇబ్బందులు తొలగాయంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ప్రభుత్వం బ్రిడ్జిలు, రహదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్మాణాలు చేపట్టింది. అందులో భాగంగానే గురజాల - మానాయికుంట గ్రామాల మధ్య ఉన్న మూసీ ఏటిపై బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తి చేసింది. ప్రభుత్వాలు, పాలకులు మారినాగానీ గురజాల - మానాయికుంట మధ్య ఉన్న మూసీ ఏటిపై బ్రిడ్జి చేపట్టలేకపోయారు. 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా మూసీ ఏటిలో నడుచుకుంటూ వెళ్తున్న ప్రజల కష్టాలను చూసి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా అప్పటి రోడ్డు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డిలు రూ. 18 కోట్లు నిధులను మంజూరు చేశారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో బ్రిడ్జిపై రాకపోకలను కొనసాగిస్తున్నారు. బ్రిడ్జి నుండి గురజాల రహదారి వరకు 600 మీటర్ల మేర వ్యవసాయ పొలాలు ఉన్నాయి. రైతుల భూమిని కొనుగోలు చేస్తే అ ప్రోచ్ పనులు పూర్తి అయ్యాయి. దీంతో ప్రయాణీకుల మార్గం సుగుమమైంది.

**అ ప్రోచ్ పనులు పూర్తి చేస్తా: డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, తుంగతుర్తి ఎమ్మెల్యే(ఎస్‌జిఆర్**

ఎన్నికల ప్రచారంలో మూసీ ఏటిపై బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించా. బ్రిడ్జి నుండి గురజాల రహదారి వరకు రోడ్డు నిర్మాణం కోసం రైతులను ఒప్పించి త్వరలో అప్రోచ్ పనులు పూర్తి చేయిస్తా.

**ఇబ్బందులు తొలగాయి: పనికేర కమలాకర్, గురజాల**

శాలిగౌరారం మండలం నుండి అడ్డగూడూరు, తిరుమలగిరికి వెళ్లాలంటే మూసీ నీళ్లలో వెళ్లేవాళ్లం. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సహకారంతో ఈ బ్రిడ్జి పూర్తి కావడంతో మా ఇబ్బందులు తొలగిపోయాయి.

# పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని నాయకులు పేర్కొన్నారు. సోమవారం పూలే 132వ వర్ధంతిని ఎ గడియారం సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు మాట్లాడుతూ పూలే మహారాష్ట్రలోని మాలి అనే బిసి కులంలో 1827 సంవత్సరంలో జన్మించి ఆనాడు సమాజంలో బ్రాహ్మణ ఆధిపత్యంలో కుల వివక్షతకు గురైన వారి పరిస్థితిని ఎదురించాడన్నారు. బడుగు బలహీన వర్గాలకు, మూడనమ్మకాలకు లోనై విద్య లేక బానిసలుగా బ్రతుకుతున్న రోజుల్లో సమాజానికి ఎదురొడ్డి ఈ వర్గాలకు విద్య లేకనే అణచివేతకు గురవుతున్న వారికి అండగా నిలిచాడన్నారు. కుల వివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ, కంది సూర్యనారాయణ, నల్ల సోమయ్య, చిక్కుల రాములు, కేశబోయిన శంకర్, కాశయ్యగౌడ్, నిమ్మనకోటి కృష్ణ, పసుపులేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాశం నరేష్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పూలే వర్ధంతి సందర్భంగా గడియారం సెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు విద్యను అందించినప్పుడే చైతన్యం వస్తుందని పూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేశారన్నారు.

## మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు పూలే

*నల్లగొండ టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక ఎన్‌జి కళాశాలలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే 132వ వర్ధంతిని సోమవారం టిఆర్‌ఎస్‌వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్, మైక్రోబయాలజి హెచ్‌వోడి నాగరాజు, టిఆర్‌ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో అంటరానితనం, కుల నిర్మూలన కోసం పరితపించిన వ్యక్తి పూలే అని, సమాజంలో దిగువ కుల ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని 1873, సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. ఈ సమాజంలో మహిళలు కూడా విద్యను కొనసాగించాలని మొట్టమొదటగా పూణెలో 1843లో బిదువాడేలో పాఠశాలను స్థాపించారని, ఆ పాఠశాలకు మొదటి ఉపాధ్యాయురాలిగా పూలే భార్య సావిత్రిభాయి పూలేను నియమించడం జరిగిందన్నారు. పూలే ఆశయాలను నేటి సమాజంలో యువత, విద్యార్థిలోకం అంతా కూడా స్పూర్తితో ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్‌వి నాయకులు మహేష్, శివయాదవ్, మహేష్, నవీన్, లోకేష్, శివకుమార్, యశ్వంత్, శ్రవణ్, కార్తీక్, శరత్, మధు, గణేష్, గిరి, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 30న యువ సమ్మేళనం

*నల్లగొండ టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త*

నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవాల సందర్భంగా ఈ నెల 30వ తేదీన పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో గల లక్ష్మీ గార్డెన్స్‌లో యువ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార ్యదర్శి కురిమిళ్ల రాంప్రసాద్, జిల్లా కార్యదర్శి అలుగుబెల్లి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ యువ సమ్మేళనంలో అఖిల భారత సహ ధర్మజాగరణ ప్రముఖ్ ఏలే శ్యామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని జయప్రదం చేయాలన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

*చండూరు రూరల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

చండూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంగళవారం స్థానిక భవాని ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో పాటు ప్రజలు కూడా సమావేశంలో పాల్గొనవచ్చని, అందరూ ఆహ్వానితులేనని ఆమె తెలిపారు.

## 15 రోజుల్లో కళాభారతి డిపిఆర్‌ను పూర్తి చేయాలి



*నల్లగొండ టౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త*

నల్లగొండ పట్టణ శివారులోని పానగల్ ఉదయ సముద్రం అలుగు నుండి ఏర్పాటు చేయనున్న సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణాన్ని పట్టణ ప్రజలను ఆకట్టుకునేలా వారికి ఆహ్లాదం కలిగించేలా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఏజెన్సీ ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, శిలా ్పరామం ప్రత్యేక అధికారి, రిటైర్డ్ ఐఎస్ గావోజి కిషన్‌రావు, మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారిలతో కలిసి శిల్పారామాన్ని, కళాభారతిని, సస్పెన్షన్ బ్రిడ్జిల పరిశీలించి వాటిపై సమీక్షించారు. పట్టణం తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలబడిపోతుందన్నారు. ఇప్పటికే సిఎం కెసిఆర్ సహకారంతో వందలాది కోట్ల రూపాయలతో పట్టణంలో పలు రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శిల్పారామం, కళాభారతి, వల్లభరావు చెరువును నెక్లెస్ రోడ్డుగా మార్చేందుకు తగిన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. కళాభారతి నిర్మాణానికి రోడ్డు నుండి ఎంత వరకు భూమి అవసరం ఉంటుందనే వివరాలు అందజేసి 15 రోజుల్లోగా డిపిఆర్ ఇస్తే త్వరగా టెండర్ ప్రక్రియ లోకి వెళ్లేందుకు వీలుంటుందని, ఇందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కోఆప్షన్ కొండూరు సత్యనారాయణ, కౌన్సిలర్లు ఆలకుంట్ల మోహన్‌బాబు, నాయకులు మైనం శ్రీనివాస్, సంధినేని జనార్ధన్‌రావు, రావుల శ్రీనివాసరెడ్డి, సూర మహేష్, గంజి రాజేందర్‌రెడ్డి, దొడ్డి రమేష్, పానుగోటి జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ఆన్‌లైన్ మాయాజాలంతో రైతులు ఆగమాఘం

*మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సిఎం కెసిఆర్ రైతుల భరోసా కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి రెవిన్యూ అధికారుల చేతుల్లో రైతులు ఆగమాఘం అవుతున్నారు. రెండేళ్ళ క్రితం ధరణి ఏర్పాటు అయిన అనంతరం గ్రామ రెవిన్యూ అధికారులు(విఆర్ఓలు) పాస్ పుస్తకాలను ధరణి పోర్టల్‌లో ఆన్‌లైన్ చేయడంలో ఆయా గ్రామ రెవిన్యూ అధికారులు దొరికినంత దండుకుంటూ రైతులను మోసం చేశారు. ఆ నేపధ్యంలో మర్రిగూడ మండలంలోని ఆయా రెవిన్యూ గ్రామాల పరిధిలో వందల మంది రైతులు తమ పూర్వీకుల నుండి వస్తున్న భూమిని ధరణిలో భాగంగా నమోదు కాకపోవడంతో భూములను కోల్పోవాల్సి వస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతకు ముందు విఆర్వోలుగా పనిచేసినటువంటి అధికారులు పలు గ్రామాల్లోని రైతుల నుండి లక్షల రూపాయలను ఆశించి రైతులను మోసం చేశారనే ఆరోపణలు పూర్తి స్థాయిలో మండల రెవిన్యూ కార్యాలయంలో గుప్పుమంటున్నాయి. ఇదే అదునుగా కమ్మగూడ గ్రామానికి చెందిన రైతులు దామెరభీమనపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో అధిక మొత్తంలో మోసపోయారనడానికి నిదర్శనం. తమ భూములను అప్పగించాలని కలెక్టర్, తహసీల్దార్ ఆన్‌లైన్‌లో పలు దఫాలుగా ధరఖాస్తు చేసుకుని విసిగి వేసాగిపోయారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో మండలంలో ఎకరం రూ. 60 లక్షల నుండి కోటి రూపాయలకు పైగా ధరలు మిన్నంటుతున్న ఈ రోజుల్లో రైతులు ధరణి ఆన్‌లైన్ ద్వారా రెవిన్యూ అధికారులు రైతుల భూముల నుతవ్వుదారి పట్టించడంతో లబోదిబోమం టున్నారు. కమ్మగూడ గ్రామంలో 50 నుండి 70 మంది రైతులు ఇదే దారిన ధరణిలో రెవిన్యూ అధికారుల చేతిలో మోసపోయారనడానికి ఆ గ్రామ సర్పంచ్ మార్నేని నిర్మల లూర్దయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు కొయ్య ఆరోగ్యయ్య రెవిన్యూ అధికారుల చేత మోసపోయి విసిగి వేసాగిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో జరిగిన విషయాలను వివరించారు. కమ్మగూడ గ్రామ ంలోని 325 సర్వే నెంబర్‌లో 50 కుంటలు ఉంది. అట్టి భూమిని ధరణిలో చేర్చేందుకు అప్పటి విఆర్వో శివకృష్ణ రూ. 25 వేలు లంచం అడగగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరస్కరించినందుకు ఒక ఎకరం పది గుంటల భూమిని కొయ్య అనిత పేరు నుండి తొలగించి మరో పేరు మీద కు అక్రమంగా మార్చినట్లు వారు పేర్కొన్నారు. ప్రస్తుతం శివకృష్ణ మెదక్ జిల్లాకు డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. చింతలగడ్డ ప్రాంతంలో ఉన్నటువంటి భూములన్నీ ధరణిలో మాయం చేసి రెవిన్యూ అధికారులు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నట్లు గ్రామానికి చెందిన రైతులు పేర్కొంటున్నారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన కొయ్య తేరేజమ్మ సర్వే నెంబర్ 244లో 2.34 ఎకరాల భూమిని రెవిన్యూ అధికారులు మార్చి మార్చి మార్నేని సంధ్యారాణి పేరు మీదకు మార్చినట్లు రైతు పేర్కొంటున్నారు. రికార్డులను మార్చడంలో సింగం సత్తయ్య పాత్ర ప్రధానంగా వినిపిస్తుంది. రైతుల ఆధార్ కార్డులు ఒరిజనల్‌గా ఉన్నప్పటికీ మరో రైతు పేరు రికార్డుల్లో నమోదు చేయడం చట్టపరంగా ఎంత వరకు సమంజసమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమ్మగూడ సర్పంచ్ మార్నేని నిర్మల లూర్దయ్య తమ స్వంత భూమిని కూడా సర్వే నెంబర్ 240 పటేల్ పంపుల్లో నుండి ఒక ఎకరం 16 కుంటల భూమిని మరో రైతుకు అప్పటి విఆర్వో శివకృష్ణ లంచం ఇవ్వనందుకు బదిలీ చేశారని సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూ అధికారుల అవినీతి మూలంగా రైతులు రైతుబంధు, రైతు భీమా పథకాలు అందడంలో ఆర్థికంగా నష్టపోతున్నారు. వీరే కాకుండా గ్రామంలో కంటినేని అంతయ్య, మార్నేని ఆశీర్వాదం, కొయ్య రవికుమార్, అమృతయ్య పలువురు రైతులు సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని తమకు చట్టపరంగా న్యాయంగా చేయాలని కోరుతున్నారు.

# రైతులు ఐక్యమైతే మోదీ ప్రభుత్వం పతనం ఖాయం

*నల్లగొండ టౌన్, ప్రభాతవార్త*

పారిశ్రామికవేత్తలకు, కార్పోరేట్లకు, భూస్వాములకు లబ్ది చేకూర్చే విధానాలను అనుసరిస్తూ రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని ప్రధాని మోదీ ధ్వంసం చేస్తున్నారని ఎఐకెఎస్ సహాయ కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్ ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభ సందర్భంగా రెండవ రోజు మల్లు స్వరాజ్యం నగర్, మాలె పురుషోత్తంరెడ్డి, గొర్ల ఇంద్రారెడ్డి ప్రాంగణంలో జరిగిన మహాసభలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జెండాను ఎఐకెఎస్ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి రైతు సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మహాసభలకు వివిధ జిల్లాల నుండి 800 మంది రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శ్రామిక ప్రజలకు, ముఖ్యంగా రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం అచ్చేదిన్ నినాదంతో ప్రజలను మోసగిస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కౌలు రైతులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు బడ్జెట్ నుండి నిధులు కేటాయించి నష్టపరిహారాని అంచనా వేసి చెల్లించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమాను 18-59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులకు భీమా ప్రీమియంను ప్రవేశపెట్టిందన్నారు. సదరు భీమా ప్రీమియాన్ని 70 సంవత్సరాల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు జరపాలన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వాలని పేర్కొన్నారు. రైతు రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను రైతులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంబానీ, అదాని వంటి బడా కార్పోరేట్ వ్యక్తులకు లక్ష కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. సంపద సృష్టించే రైతులు, కౌలు రైతులను విస్మరించి దేశ సంపదను కొల్లగొట్టే వారికి మోదీ ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసి పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతుందన్నారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సదుపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, కందాల ప్రమీల, దండ వెంకటరెడ్డి, శెట్టి వెంకన్న, వల్లపు వెంకటేష్, హన్నన్ మొల్ల, సారంపల్లి మల్లారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, తీగల సాగర్, బొంతల చంద్రారెడ్డి, బండ శ్రీశైలం, మూడు శోభన్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా జానయ్య

*మునుగోడు, నవంబర్ 28 ప్రభాతవార్త*



మండల నూతన ఎంపీడీవోగా ఎ. జానయ్య సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల విధుల్లో భాగంగా నల్లగొండ మండలం నుండి మునుగోడులో 2 నెలల 20 రోజులు ఎంపిడివోగా వై. శ్రీనివాస్‌రెడ్డి విధులు నిర్వర్తించి తిరిగి నల్లగొండ మండలంలో ఎంపిడివోగా విధుల్లో చేరారు. గుర్రంపోడు మండలంలో బాధ్యతలు నిర్వహించి బదిలీపై జానయ్య మునుగోడు మండల ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివోకు మండల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

*మునుగోడు, ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. బిజెపి జిల్లా కార్యదర్శి గోపినాథ్ మాట్లాడుతూ బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ పాదయాత్రకు అనుమతించి, నిరాకరించి తరువాత అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ఎవరైనా పాదయాత్రలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. టిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అదును చూసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పులకరం సైదులు, ఏర్పుల క్రాంతి, పోలీరాజు, జీడిమెట్ల జానీ, సాగర్ల లింగయ్య, సునీల్, సులేమాన్, కట్కూరి నరేందర్, అనిల్, నాగరాజు, పందుల భాస్కర్, దుబ్బ చెల్లయ్య, దుబ్బ రాజశేఖర్, జుట్టు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి తాంగ్‌తా పోటీలకు ఎంపికైన మర్రిగూడ వాసి

*మర్రిగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేశం ప్రభావతిల కుమార్తె కట్కూరి సింధు ఇటీవల నాగర్‌కర్నూలులో జరిగిన జాతీస్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించింది. ఈ నెల 30వ తేదీన మణిపూర్ రాష్ట్రంలోని ఇంఫాల్‌లోని కోమల్ లంపక్ ఇండోర్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈమె గత కొన్ని నెలలుగా హైద్రాబాద్‌కు చెందిన కోచ్ వై. రాజు ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటుంది. రాబోయే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ఎంపిక అవుతుందని, జరిగే పోటీల్లో స్వర్ణ పతకం సాధిస్తుందని కోచ్ రాజు, ఆమె తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింధు హైద్రాబాద్‌లోని మర్రి లక్ష్మారెడ్డి కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. జాతీయ స్థాయి తాంగ్ తా పోటీలకు సింధు ఎంపిక కావడంతో పలువురు మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు పూలే

*కనగల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనీయులు అన్నారు. స్త్రీ విద్య కోసం అనేక పాఠశాలలను ఏర్పాటు చేసి తను, తన సతీమణి సావిత్రి భాయి పూలేతో విద్యను భోదించిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మద్దిమడుగు బయలుదేరిన ఆంజనేయస్వాములు

*నిడమనూరు, నవంబర్ 28 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు సోమవారం ఇరుముడి కట్టుకుని మద్దిమడుగు ఆంజనేయస్వామిని దర్శించుకుని ఇరుముడిని స్వామికి అప్పగించడానికి నిడమనూరు భక్తాంజనేయస్వాములు ఇరుముడి తీసుకుని వెళ్లారు. ఇరుముడి కార్యక్రమంలో స్వాములు ఉన్నం ఈశ్వర్, ప్రసాద్, ఆదిముల్ల కృష్ణ, సుంకరబోయిన కరుణాకర్, విష్ణు, బాలరాజు, రాంబాబు, యాదయ్య, బన్ని, కేశవులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను వేధింపులకు గురి చేసిన నిందితుడికి జైలు శిక్ష

*నిడమనూరు, నవంబర్ 28 ప్రభాతవార్త*

నిందితులను వేధింపులకు గురి చేసిన నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధిస్తూ జూనియర్ మున్సిఫ్ సివిల్ కోర్టు జడ్జి స్వప్న సోమవారం తీర్పు వెల్లడించినట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శోభన్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని బొక్కమంతలపాడు గ్రామానికి చెందిన దర్మారపు కొండలు అదే గ్రామానికి చెందిన వివాహిత మహిళను 2016న వేధింపులకు గురి చేయడంతో బాధితురాలి ఫిర్యాధు మేరకు నాటి ఎస్ఐ నరసింహారాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేయడంతో సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం న్యాయమూర్తి తీర్పు వెల్లడించినట్లు తెలిపారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు సన్మానం



*శాలిగౌరారం, నవంబర్ 28 ప్రభాతవార్త*

శాలిగౌరారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన శేఖర్‌బాబుకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బుడిగం శ్రీనివాసులు, దునక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటాచారి, ప్రతినిధులు చామ మహేందర్‌రెడ్డి, అశోకాచారి, ఉపాధ్యక్షులు బచ్చు ఆంజనేయులు, వీర్లపాటి సత్యనారాయణ, సభ్యులు రామడుగు వెంకట్రామశర్మ, రామలింగయ్యశర్మ, చిర్రబోయిన శ్రీనివాస్, దామెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి - ఎంపిపి

*గరిడేపల్లి,నవంబర్ 28 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని అమలు తీరులో ఎలాంటి అశ్రద్ద వహించవద్దని మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఎంపిడివో కార్యాలయంలో మండలంలోని ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు మట్టినింపే సంచులను సోమవారం ఆమె పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హరిత తెలంగాణ సాధనలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని అమలుచేస్తున్న విషయం అందరికి తెలిసిందేనని,



అటు వంటి కార్యక్రమాన్ని ఉపాధి సిబ్బంది, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించి విజయవంతం చేసేందుకు భాగ స్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. మొక్కల పెంపకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అవసరమైన సామాగ్రిని ప్రభుత్వం అంద చేస్తుందని వీటిని సద్వి నియోగం చేసుకుని మండలంలో హరిత హారాన్ని తీర్చిదిద్దాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో వనజ, ఏపివో మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆలేరులో ఖాళీకానున్న కాంగ్రెస్ రెండు రోజుల్లో బిటీఆరెస్‌లో మరిన్ని భారీ చేరికలు

*రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి దంపతులు అలుపెరగకుండా కష్టపడుతూ ఆలేరును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని,ఇలాంటి అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వలసలు వస్తున్నారని, ఇది జీర్ణించుకోలేని బీర్ల ఐలయ్య వర్గం ఇష్టం ఉన్నట్టు మాట్లాడుతున్నారని మరో రెండు రోజుల్లో కాంగ్రెస్ నుండి భారీగా చేరికలు టిఆర్ఎస్ లో జరగనున్నాయని దీంతో ఆలేరులో కాంగ్రెస్ ఖాళీగా ఉందని టిఆర్ఎస్ పార్టీ ఎస్ఎస్ఎల్ జిల్లా నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు సోమవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లను ఎంపీటీసీలను కేటీఆర్ సమక్షంలో పార్టీలో తీసుకోవడం జరిగిందని ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో ఉన్న కొంతమంది నాయకులు వారి ఇంటి మీదికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మరియు



కాంగ్రెస్ పార్టీ ఫండ్ ఇచ్చిన ఇచ్చిన విషయం గుర్తుచేస్తూ డబ్బులు మావి మాకు ఇవ్వాలని చిల్లర బుద్ధ ప్రదర్శించారన్నారు. కొంత ఆర్థిక ఇబ్బందులతోని ఉన్నవాళ్లు వారి భయంతో డబ్బులు లేక తిరిగి బలవంతముగా కాంగ్రెస్ కండువ కప్పుకునే విధంగా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు అభివృద్ధి విరోధకులుగా మిగిలిపోయారన్నారు. ఆలేరులో గొంగిడి మహేందర్ అన్న చిటికెన వేలు వెంట్రుక కూడా పీకలేరని తీవ్రంగా స్పందించారు ఆలేరు గడ్డ మహేందర్ ని అడ్డ తిరిగి మూడవసారి ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది కచ్చితంగా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు ఈనెల 30వ తేదీన ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి ఇంకా చేరికలు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్, సట్టు తిరుమలేష్, పల్లె సంతోష్ గౌడ్, నీరటి బాల నరసయ్య, జీబిజ్జీ స్వామి, గుర్రం నరసింహులు, చింతలపూరి వెంకట్రాం రెడ్డి, ఎర్ర గోకుల రాజు,సగ్గు ఆంజనేయులు, గజ్జల రాజు, మోత్కుపల్లి నవీన్, కూతురు లింగం, కోయం మల్లికార్జున్, రామిండ్ల నరేందర్, పాండవుల బసవయ్య, మార్క శివ గౌడ్,సంగి ఉపేందర్, కొండూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే గుజ్జ యుగంధర్ రావు

*తుంగతుర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు అన్నారు. సోమవారం పూలే 133వ వర్ధంతి వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టిఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. పూలే ఆశయ సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి



చేస్తుందన్నారు. దీనిలో భాగంగానే టిఆర్ఎస్ ప్రభుత్వం మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో స్థాపించడం తోపాటు బలహీన వర్గాల విదేశీ ఉన్నత విద్యాభ్యాసానికి విదేశీ విద్యా నిధి పథకం కింద ఒక్కో విద్యార్థికి 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్, గ్రంధాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, ఎల్ల బోయిన బిక్షం, పులుసు వెంకటనారాయణ, గునుగంటి సంతోష్,తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, జలంధర్, మధు, ఆకారపు భాస్కర్, మహేష్, మంగళపల్లి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అబ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే : ఎంపీపీ రేణుక

*అర్వపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త:*



అణగారిన వర్గాల అబ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంపీపీ మన్నే రేణుక అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ నవీన్ తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు మేడిపెల్లి వేణు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీలో చేర్చాలని వినతి

*ఆలేరు టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో వడ్డెరలను ఎస్టిలో చేర్చాలని మండల కన్వీనర్ వల్లపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలేరు డిప్యూటీ తహసీల్దార్ ఇద్రిస్ సోమవారం న వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, ఆలేరు మండల నాయకులు వల్లపు వెంకటేష్, దండుగుల అశోక్, మల్లెపు క్రాంతి , పల్లపు వెంకటేష్ , వల్లెపు గణేష్, గండికోట ప్రశాంత్, మార్ల సాయి కుమార్, మోట కొండూరు మండల ఉపాధ్యక్షుడు రాపోల్ ఎల్లయ్య శివరాత్రి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*గరిడేపల్లి,నవంబర్ ప్రభాతవార్త*



మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో సోమవారం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ సర్పంచు మూలగుండ్ల విజయా సీతారాం రెడ్డి అందచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబా లకు అందచేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన ఖమ్మం వెంకటరెడ్డికి 60వేలు, మామిడి అపరంజమ్మకు 40వేలు, అవిరబోయిన శ్రీనుకు 9వేలు రూపాయల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు మీసాల యోహాన్, ఉపసర్ప ంచు నట్టె విజయ్‌కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణప్రసాద్, వార్డు సభ్యులు ప్రేమ్‌కుమార్, గుండ్ల రమ్య, అనిల్‌రెడ్డి, మూలగుండ్ల మౌనిక, సుధాకర్‌రెడ్డి, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

*అర్వపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త:*



సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతి రావు పూలే అని జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్,తెరాస నాయకులు దావుల లింగయ్య, దాసరి ఉషయ్య,చిత్రాల వీరయ్య, అంకిరెడ్డి శ్రీనివాస్, కుంభం వెంకన్న,సంద్ర యాదగిరి, వట్టే అశోక్,సిర్పి మధురామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వద్ద 111వ ,రోజు దీక్ష

*రాజపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:*



రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రబుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల దృష్ట్యా గెజిట్‌ను విడుదలచేయలని కోరుతు సోమవారం 111 వ, రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షనీలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో చల్లురి చిన్నపోచయ్య, కలకుంట్ల కొమురయ్య, కందుకూరి నాగరాజు, ఎలాగందుల శ్రీనివాస్, బల్లవెంకటేశం, బల్లకౌసల్య, మరబోయినసోమయ్య, యం.డి.దస్తగిరి, కొన్నేపోచయ్య , లెల్లపాటినర్సి రెడ్డి, గుజ్జరాంచంద్రం, పిట్టల సత్యనారాయణ, వడ్లకొండనారాయణ, సీసా శ్రీపతి ,బింగిరమేష్ ,కటకం పెద్దవెంకటేశం, బుడిగెలక్ష్మినర్స్, కటకం చిన్నవెంకటేశం, నల్లఅశోక్, ఎదునూరి ప్రభాకర్, కటకంగణేష్ ,కటకంనగేష్ , అడేపుశ్రీశేలం ,పాము సత్తయ్య మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

# శివాలయంలో రుద్రహోమం ప్రారంభం

*యాదగిరిగుట్ట, నవంబర్ 28, ప్రభాతవార్త:*

యాదాద్రి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయములో భక్తుల మరియు స్థానికుల సౌకర్యార్థము నిత్యరుద్ర హోమము సోమవారం ప్రారంభించారు. ఇట్టి రుద్రహోమము ప్రతిరోజు ఉదయం 9 నుండి 10 గంటల వరకు నిర్వహించబడుతుందని రుద్రహోమం రుసుము రూ,1000/- వెయ్యి రూపాయలు చెల్లించవలసి ఉంటుంది అన్నారు.

## నర్రా స్ఫూర్తితో జానపద వీడియో సాంగ్

### నార్కట్‌పల్లిలో చిత్రీకరణ

*నార్కట్‌పల్లి, 28 నవంబర్ ప్రభాతవార్త*

మాజి ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఒక భార్య భర్తల మధ్య జరిగే సన్ని వేశాలను ప్రముఖ కవి గేయకవితా విశారద భీష్మాచారి రచించిన పాటను దాతల సహకారంతో పాటరూపంలో మండల కేంద్రం శివారులోని సామ కొండల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జానపద వీడియోను చిత్రీకరించారు. ఈ పాటను మన్ కీ బాత్ లో ప్రధాని నరేంద్రమోడీ నుండి ప్రశంస పొందిన ప్రముఖ కవి రచయిత డా॥కూరెళ్ళ విఠలాచారి గతంలో ఈ పాటను ఆవిష్కరించి భీష్మాచారికి గేయ కవితా విశారద బిరుదుతో సత్కరించారు. ముహూర్తం పూజలో పాల్గొన్న గోపలాయిపల్లి గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం మాట్లాడుతూ ఒక ఉన్నతమైన నాయకునికి సంబంధించిన పాటను తమ ప్రాంతంలో చిత్రీకరించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఆయన ఉప సర్పంచ్ యాట సైదులు, సామ



కొండల్ రెడ్డిలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ వీడియోలో నర్రా రాఘవరెడ్డి పాత్రలో హుజూర్‌నగర్‌కు చెందిన ఆదిరెడ్డి, ప్రధాన పాత్రలో గీత రచయిత భీష్మాచారి, లయామౌని, సాయి లక్ష్మి, గంజి రమేశ్‌లు నటించగా, నల్లగొండకు చెందిన ప్రముఖ డిఓపి ఎడిటర్ ఆర్‌టివి రవి షూట్ చేశారు. దర్శకత్వం పగడాల అంజి, కొరిమోగ్రాఫర్ వెలుప్నూల ప్రవీణ్ తేజ చేశారు. ఈ పాటను త్వరలో ప్రముఖ యూట్యూబ్ చానెలలో రిలీజ్ చేస్తామని కళాభిమానులంతా దీనిని ఆదరించాలని భీష్మాచారి కోరారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

*నార్కట్‌పల్లి, 28 నవంబర్ ప్రభాతవార్త*



అణగారిన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావు పూలే అని , ప్రతీ ఒక్కరికి విద్య అనే ఆయుధం చేతిలో ఉండాలనే ధృఢమైన ఆశయంతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహా నాయకులు అని మండల నాయకులు అన్నారు. సోమవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానకి బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, యాదవ సంఘం జిల్లా నాయకులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, చెర్వుగట్టు సర్పంచ్ మల్గ బాలకృష్ణ, మండల నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, నర్సింహ్మా, వేముల నర్సింహ్మా, రామకృష్ణ, మట్టిపల్లి శ్రీనివాస్, మరియు మండల పట్టణ బిసి సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో మృతి చెందిన కుటుంబానికి ఎస్ఐ ఆర్థిక సహాయం

*మఠంపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త*



రెండు రోజుల క్రితం మండలంలోని కొత్త దొన బండతండలో తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్‌ఘాతంతో మంణించిన రైతు బాణోతు బాబు కుటుంబ సభ్యులకు మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి సోమవారం ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి మాట్లాడుతూ విద్యుత్‌ఘాతంతో మృతి చెందిన రైతు కుటుంబం ఆర్థిక పరిస్థితిని గమనించి తన వంతు సహకారంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, అదేవిధంగా బాబు ఇద్దరు కుమారుల చదువుల కోసం తన వంతు ఆర్థిక సహాకారంఅందజేస్తానని, కుటుంబ సభ్యులకు తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు గిరిజన నాయకులు, సిబ్బంది ఉన్నారు.

## తిరుమలగిరిలో పాట షూటింగ్ సందడి

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*



ప్రముఖ సినీ జానపద గేయ రచయిత, గాయకుడు మానుకోట ప్రసాద్ తన యూట్యూబ్ ఛానల్ నవీన స్టూడియోలో రాబోవు కొత్త పాట సక్కని సీతమ్మ పాట షూటింగ్‌ను తిరుమలగిరిలోని ది నేచర్ డెన్ హోటల్, రమేష్‌మెకానిక్ షాప్ ప్రాంతాలలో సోమవారం షూటింగ్ జరిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో షూట్ చేశారు. ఈ షూటింగ్‌లో నటీ నటులు రాము రాదోడ్, దివ్య భగత్, మానుకోట ప్రసాద్ నటించగా డిఓపి కోడం అజయ్, పాక ఉపేందర్, సాయిచరణ్‌రెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌ను సూర్యా పేట డిఎస్‌పి నాగభూషణం సోమవారం తనిఖీ చేశారు. ప్రతి సంవత్సరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీలో భాగంగా అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలను అరికట్టడంలో సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. ప్రజలు సమస్యలపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చినప్పుడు సిబ్బంది వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి సమస్య పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం సిఐ రాజేష్, ఎస్ఐ శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యా ణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలోని ఈదుల పర్రెతండా వద్ద ఆదివారం



రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం గుండాల మండలం తురకల శాపురం గ్రామానికి చెందిన చింత వెంకన్న తన సొంత పని నిమిత్తం బైక్‌పై వచ్చి వెళుతున్న సమయంలో ఈదుల పర్రెతండా సమీపంలో నిలిపి ఉన్న లారీకి బైక్‌పై వెళుతు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలైనాయని తెలిపారు. గాయపడిన వ్యక్తిని బందువులు జనగామ ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.

## ఘనంగా 132వ పూలే వర్ధంతి వేడుకలు

*భీమదేవరపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

మండల పరిధి గ్రామంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్ పూల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సీపీఐ సభ్యులు మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ కొంగల రామచంద్రా రెడ్డి పూల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ సతీసహగమన అంటరానితనం నిర్మూలనకు మహిళల విద్యాభివృద్ధి కోసం 18వ శతాబ్దంలో పాఠశాలలు ఏర్పాటు ఆదిపత్య కులాల నుంచి బలహీన వర్గాల రక్షణకు సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసిన మహానీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి మాడుగుల సంపత్ జిల్లా నాయకులు ఎర్ర కార్తీక్ హన్మంతురాజారపు శంకర్ కొత్తగట్టు కిరణ్ తదిరులు పాల్గొన్నారు.

## సంగెం పీహెచ్‌సీని సందర్శించిన ఎన్క్వాస్ బృందం

*సంగెం, నవంబర్ 28, ప్రభాతవార్త*

సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యతహామీ ప్రమాణాల బృందం సభ్యులైన డాక్టర్ అనురాగ్ మిట్టల్, స్వాతి లక్ష్మిలు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్, వైద్యసిబ్బందిచే వైద్యం పట్ల ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ సింగ్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ గోపాల్ రావు డాక్టర్ చల్లా మధుసూదన్, స్థానిక వైద్యాదికారి డాక్టర్ చిన్ని కృష్ణ, జిల్లా ఎన్క్వాస్ సభ్యులు హారిక, హకీమ్, పల్లె దావఖాన వైద్యులు, స్థానిక సూపర్వైజరీ సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు అంగన్వాడీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

*నార్కట్‌పల్లి, 28 నవంబర్ ప్రభాతవార్త*

పేదరికం మరియు అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణానికి చెందిన కర్రె అఖిల్‌రాజ్ తండ్రి కమల్ రాజ్ వైద్యం కోసం పడుతున్న ఇక్కట్లను తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కమల్ రాజ్ అత్యవసర



చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి 2 లక్షల రూపాయల ఎల్‌ఓసి చెక్కును మంజూరు చేయించి సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త నర్సింహ్మా యాదవ్, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, చాంద్ పాషా, పుల్లెంల వెంకట్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పురగిరి క్షత్రియ (పెరిక) నూతన కమిటి ఎన్నిక

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త*

పట్టణంలోని పురగిరి క్షత్రియ వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలుసాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటలు పాటలతో సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. అనంతరం పట్టణ పురగిరి క్షత్రియ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కీత సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా పోతురాజు రమేష్‌బాబు, కోశాధికారిగా వలిశెట్టి చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా కీత మధు, ముత్తినేని కృష్ణ, సహాయ కార్యదర్శులుగా నెమ్మాని రాణి, శ్రీలతతోపాటు 5గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కులపెద్దలు కీత వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి పిచయ్య, పిన్నని కోటేశ్వరరావు, అత్తి వెంకటేశ్వర్లు, పిన్నని దళపతి, జుట్టుకొండ సత్యనారాయణ, కీత మధు, మడతనపల్లి నర్సింహారావు, కీతా శ్రీనివాసరావు, బెక్కం శ్రీనివాస్, గన్న నర్సయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త*



పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి జన్మదిన వేడుకలు సోమవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మాసిబ్బంది ఆధ్వర్యంలో ఆమె కేకట్ చేశారు. అనంతరం పురపాలక సంఘం, పారిశుద్ధ్య కార్మికులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో చోరీ

## పనిచేయని నిఘా నేత్రాలు

మునగాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామంలోని నిఘా నేత్రాలు(సిసి కెమెరాలు) పనిచేయకపోవడంతో పోలీసులు అయోమయానికి గురవుతున్నారు. గ్రామానికి చెందిన వాసా శ్రీనివాసరావు ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు స్థానికులు గుర్తించడంతో కుటుంబ యజమానికి సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో హైద్రాబాద్‌లో ఉన్న ఆయన పోలీసులు,



బంధువులకు సమాచారం ఇవ్వడంతో సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో క్లూస్ టీమ్ సహకారంతో పరిశీలించారు. దీంతో ఇంట్లో బీరువాలో దాచిన సుమారు 20 తులాల బంగారు నగలు, నాలుగు కెజిల వెండి, రూ. 40 వేల నగదు చోరీకి గురైనట్లు సమాచారం. దీంతో పాటు ఆయన ఇంటి భద్రత కోసం ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను కూడా అపహరించినట్లు తెలిసింది. సమాచారంపై సిఐ, ఎస్ఐలను సమాచారం కోరగా తమకు ఎలాంటి ఫిర్యాధు రాలేదని, ఫిర్యాధు అనంతరం వివరాలను వెల్లడిస్తామని గమనార్హం. స్టేషన్‌కు 200 మీటర్ల దూరంలోనే భారీ దొంగతనం జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# సిపిఎం నాయకురాలు సరోజినమ్మ మృతి

మునగాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

సిపిఎం సీనియర్ నాయకురాలు ఆరె సరోజనమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు ఆరె రామకృష్ణారెడ్డి ఆమె భౌతికకాయానికి ఎర్ర జెండాను కప్పి జోహర్లు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ఆరె పిచ్చిరెడ్డికి సహధర్మచారిణిగా సిపిఎం పార్టీకి అన్ని విధాలుగా అండదండలిస్తూ తన భర్త చేసే



పోరాటాలకు, ఉద్యమాలకు సహకరిస్తూ ముందు నిలిచేదన్నారు. తన జీవితాంతం తన భర్త నమ్మిన సిద్దాంతం కోసం చివరి వరకు నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం, బట్టు నాగయ్య, వల్లపుదాసు వీరస్వామి, వీరబాబు, ఎలక జాన్‌రెడ్డి, రాంపంగు లింగయ్య, ఆరె శేఖర్‌రెడ్డి, మేడి సుందరయ్య, బత్తుల నారాయణరెడ్డి, గుర్రం గోపాల్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జజ్జాల వీరయ్య, సైదులు, సురేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంక్షేమ పథకాలను పునరుద్దరించాలి

చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

చేనేత రంగాన్ని ఆదుకోవాలంటే గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను పునరుద్దరించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మేకల లింగయ్య భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత సంక్షేమ బోర్డును పునరుద్దరించి, కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని కోరుతూ లక్షల ఉత్తరాలు పోస్టు చేసినా స్పందించలేదని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత రంగానికి తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. ఈ సమావేశంలో జిట్ట



సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, షీలా రాజయ్య, రుద్రవరం పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారినవర్గాల అభ్యున్నతి కృషి చేసిన మహనీయుడు పూలే

కొండమల్లేపల్లి, నవంబర్ 28 (ప్రభాతవార్త)

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్ పేర్కొన్నారు. సోమవారం పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకొని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, మండలపరిధిలోని చింతకుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పిడిమర్రి శోభారాణి ,డిఎం కుంటలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే అంటరానితనానికి, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని కొనియాడారు. సమాజంలో అన్ని కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి, అణగారిన వర్గాలకు చేసిన సేవలలో మన దేశ మొదటి సంఘ సంస్కర్తగా పూలే నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కొర్ర జోక్యానాయక్, చంద్రయ్య నముద్రాల శ్రీనయ్య జనార్ధన్‌రెడ్డి, శ్రీపతిరావు, సూర్య, జగదీష్ సైనా నాయక్, లింగారెడ్డి, బద్దయ్య నాగేంద్రమ్మ, నీరజ, కళమ్మ, సరస్వతి, సౌజన్య, మంజుల,



కవిత, రమావేది, నిర్మల, సీతారాం, నర్సింహాచారి, నర్సింహారావు, నాగరాజు, గిరి, సీనయ్య, వెంకట్, రామలింగయ్య, శ్రీరాములు, ఆంజనేయులు, చేపూరి చంద్రకళ, సుకన్య, ఏకుల రాజేందర్, జంగాల ప్రవీణ్, ఏకుల త్రివేద్, యేకుల కాంత్య, అనంత రాములు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ రూరల్, న (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ఇతర రాష్ట్రాల్లో విక్రయించిన బియ్యానికి రెండు శాతం టాక్స్ చెల్లింపులను మినహాయిస్తూ సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయటాన్ని హర్షిస్తూ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, పట్టణ అధ్యక్షులు గౌర శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దామరచర్ల మండలంలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌కు వచ్చిన సందర్భంగా మిల్లర్ల న్యాయమైన సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో గత ఐదేళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపారని అన్నారు. 2015 ఏప్రిల్ ఒకటి నుండి 2017 జూన్ 30వరకు ఉన్న సెంట్రల్ సేల్స్ టాక్స్ ను రైస్ మిల్లర్లు వాటికి సంబంధించిన వేబిల్లులు ఇతర ఆధారాలు చూపించినందున ఈటాక్స్ నుంచి మినహాయింపు చేశారన్నారు. అదేవిధంగా రైతులకు మద్దతుగా అందించాలని సీఎం ఆదేశించారని సీఎం



ఆదేశాలమేరకు రైతులకు మద్దతు ధర అందించనున్నట్లు మిల్లర్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రైస్ మిల్లర్లు వెంకటరమణ చౌదరి, బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీనివాస్, రంగా లింగయ్య, విజం శ్రీధర్ ఉన్నారు.

## కనకదుర్గ అమ్మవారి పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థాన చైర్మన్‌గా శీల సత్యనారాయణ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సి రెడ్డిలతో దేవదాయ ధర్మదాయ శాఖ నల్లగొండ డివిజన్ అధికారి వెంకటలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మవారికి దౌలతాబాద్ వాసుదేవశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పూలేకు ఘన నివాళులు



చిట్యాల, నవంబర్ 28 (ప్రభాతవార్త)

మహిళలకు విద్యావకాశాలు కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పూలే అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. సోమవారం ఐద్వా, కెవిపిఎస్‌ల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ కుల వివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఈసం రాజు, జిట్టా యాదయ్య, కందుల అనిత, సిలివేరు లింగమ్మ, ఉమ, పాల కావేరి, ప్రశాంతి, కావ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి



కోదాడ టౌన్, నవంబర్ 28 (ప్రభాతవార్త)

మహాత్మ జ్యోతిరావ్ పూలే 132వ వర్ధంతిని సోమవారం బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే బహుజనుల బతుకులు మారుతాయని చాటిచెప్పిన సామాజిక విప్లవ పితామహుడని కొనియాడారు. మహిళలకు చదువు కావాలని తన సతీమణికి విద్య నేర్పిన నిజమైన సంఘ సంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి ఉపేందర్, యర్రమల్ల నాగమణి, వెంపటి నాగమణి, సాలె రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో వరివిత్తనాలు

డిండి, నవంబర్ 28 (ప్రభాతవార్త)

డిండి సీడ్ ఫారంలో ఫౌండేషన్ వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారులు వెల్లడించారు. ఈమేరకు వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ వరి కెఎన్ఎం-118 రకపు వడ్లు 25కెజిల గన్నీ బ్యాగ్ ప్యాకింగ్ ధర రూ.810 అని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 4200 బస్తాలు చెర్కుపల్లి, డిండి ఫారమ్ వద్దు ఉన్నాయని, ఇవి పాతవడ్లు కాబడ్డి రైతులు యాసిడ్ కలపవలసిన అవసరంలేదన్నారు. బస్తా ఒక్కంటికి రూ.900 అని కానీ ప్రభుత్వం రూ.90లు తగ్గించి రూ.810కే విక్రయిస్తుందన్నారు. పూర్తి వివరాలకు ఎడిఎ 7288800022 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న పోడు భూముల సర్వే

<u>పెద్దఅడిశర్లపల్లి,నవంబర్28,ప్రభాతవార్త:</u>
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల సర్వే మండలంలోని అన్ని గ్రామాలలో ముమ్మరంగా కొనసాగుతుంది.సోమవారం నాడు పెద్దగట్టు గ్రామపంచాయతీలో మొత్తం దరాఖాస్తులు 1012పైగా ఉన్నట్టు అధికారుల తెలిపారు, పెద్దగట్టు గ్రామపంచాయతీలోని బుడిదగట్టుతండాలో దరాఖాస్తు చేసుకున్న రైతుల పోడు భూముల కొలతలను రైతుల సమక్షంలో సర్వే నిర్వహించి యాప్ ద్వారా నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ



కార్యక్రమంలో సర్పంచ్ దేపావత్ నరేందర్,ఎంపిటీసీ,పారెస్టు సెక్షన్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్వితారెడ్డి సాధించిన విజయాలు జిల్లాకే గర్వకారణం

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>
అన్వితారెడ్డి సాధించిన విజయాలు జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మంధిరంలో జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన జిల్లాకు చెందిన పడమటి అన్వితారెడ్డి, కోచ్ బిచనపల్లి శేఖర్‌బాబును సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరంతో పాటు మరో ఆరు పర్వతాలను అధిరోహించిన అన్వితారెడ్డిని అభినందించారు. అన్వితారెడ్డి సాధించిన విజయాలు యువతకు ఆదర్శమని, యువతన తలుచుకుంటే సాధించలేనిది ఏమిలేదని ఆమె నిరూపించారన్నారు. అన్వితారెడ్డి సాధించిన విజయాలకు వెన్నుతట్టి



ప్రోత్సహించిన తల్లిగారికి కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ నెలలో విన్‌సన్ పర్వతారోహనకు వెళ్తున్న అన్వితారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక సంస్థల అడీషనల్ కలెక్టర్ దీపక్ తివారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన సమస్యలు పరిష్కరించండి

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>
తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్‌ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని టిపిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం భువనగిరిలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రీసిటి ఎంప్లాయిస్ యూనియన్ 327 ఆద్వర్యంలో దీర్ఘకాళిక సమస్యలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తంగళ్లపల్లి రవికుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, రామయ్య, భూమయ్య, రమేష్, ఈరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ ఫ్లోర్




లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత జేఏసి నాయకులు బట్టు రాంచంద్రయ్యలు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.

# విద్యార్థులు శాస్త్రీయత భావాలను పెంచుకోవాలి

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>
విద్యార్థులు శాస్త్రీయత భావాలను పెంచుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజులు అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటి ఆద్వర్యంలో ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలను పురస్కరించుకొని జాగృతి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో చార్లెస్ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం అనే అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయతమైనటువంటి ఆలోచనలను పెంచకుండా మూఢత్వ భావాలను పెంచే విధంగా ప్రభుత్వాలు విద్యలోకి చొప్పిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు ఈ దేశ సంపద అయిన వాళ్లు ప్రపంచీకరణ మోజులో పడి జ్ఞానం పెంచుకునేటటువంటి విధానాన్ని అలవర్చుకోకుండా విద్యారులు ఒక విషయంపైన నిర్మాణాన్ని గాన్ని అన్వేషణ గాని చేయకుండా, పట్టు ఉండేటటువంటి సబ్జెక్టు నిర్మాణాన్ని కోల్పోతున్నారని అన్నారు. మూడత్వ భావాలను వీడి శాస్త్రీయతమైనటువంటి భావాలను సమాజంలోకి తీసుకుపోయేటటువంటి కర్తవ్యాన్ని విద్యార్థులు ముందుండి తీసుకోవాలని అన్నారు. అద్యయనంలో వచ్చే సమస్యలపై కూడా విద్యార్థులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని,




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాల మీద విద్యార్థులు రాజీలేని పోరాటాలు చేయాలని అన్నారు. విద్యార్థులంతా ఈ దేశానికి ఆదర్శంగా నిలిచినటువంటి మహనీయులను, శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్, సాయికుమార్, రమణ, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 132వ జయంతి

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>
సామాజిక విప్లవోద్యమ పితామహుడు జ్యోతిరావుఫూలె 132వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు ఆద్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పూలే చౌరస్తాలో ఫూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగులు బానిసలుగా ఉండడానికి, దోపిడి, అణచివేత, వివక్షతను అర్థం చేసుకోకపోవడానికి చదువు లేకపోవడమే మూలమని ఆనాడే ఫూలే గ్రహించాడన్నారు. శూద్రులు సేవలు చేయాలి, కానీ విద్య నేర్చుకోకూడదనే నాటి చాందసవాదులను ఎదిరించి విద్యను నేర్చుకుని పెత్తందారి వర్గాలకు ప్రతిభావంతుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సాబన్‌కార్ వెంకటేష్, గాజుల క్రాంతికుమార్, వంగరి లక్ష్మినారాయణ, సురేష్ యాదవ్, గొట్టికుప్పల శ్రీనివాస్, వినోద్‌కుమార్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో 9 ఫిర్యాదులను ప్రజల నుండి అందుకున్నారు. వీటిలో రెవెను ్య శాఖ 8, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఒకటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవం లభ్యం

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>
గుర్తు తెలియని 45 సంవత్సరాల వ్యక్తి మాధవరెడ్డి విగ్రహం వద్ద మృతిచెంది ఉండగా శవాన్ని పోలీ సులు స్వాదీనం చేసుకుని కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. కాగా గత ఆరు నెలలుగా ప్రభుత్వ ఆస్పత్రి చుట్టుపక్క భిక్షాటన చేసుకుంటూ మాధవరెడ్డివిగ్రహం వద్ద పడు కునే వాడు. గత వారం రోజుల నుండి ఆ రోగ్యం బాగలేక చలికాలం



అయినందున చలికి తట్టుకోలేక ఉదయం 9 గంటలకు చనిపోయి ఉన్నాడు. స్థానికులు మహ్మద్ రజాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్దిక సహాయం

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>



మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కట్కూరి చంద్రయ్య ఇటీవల మృతిచెందగా సోమవారం మృతుని కుటుంబ సభ్యులను ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షులు సామల వెంకటేశ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్దిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ అధ్యక్షులు పోల ప్రవీణ్‌కుమార్ గౌడ్, మచ్చ వెంకటేశ్, కట్కూరి శంకరయ్య గౌడ్, మచ్చ వెంకటేశ్ గౌడ్, కట్కూరి ప్రదీప్‌కుమార్ గౌడ్, ఏనుగు పద్మారెడ్డి, కట్కూరి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటి సమావేశం

<u>భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :</u>



పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో సోమవారం చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. అలాగే మార్కెట్ కమిటి నూతన చెక్‌పోస్ట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, కమిటి సభ్యులు కొండా స్వామి, రేగు వెంకటేశ్, సురకంటి సుధాకర్, చీర అయిలయ్య, ముత్యాల మహిపాల్‌రెడ్డి, దొడ్డబోయిన చంద్రయ్య, కుంట్లోల్ల మహేష్‌కుమార్, వెల్దుర్తి రఘునాథ్, దిరావత్ లింగ, మొగుళ్ల మహేందర్‌రెడ్డి, జిల్లా వెంకటరమణ, జిల్లా పుండరీకం, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, బీబీనగర్ పీఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, అగ్రీకల్చర్ ఏడి దేవేందర్, డిఎంఓ సబిల్, కార్యదర్శి బి.అంజింత్‌రావు, సూపర్‌వైజర్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అనచివేతపై తిరుగుబాటు చేసిన మహనీయుడు ఫూలే

**భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :**
థామస్ పెయిన్ రచించిన మానవ హక్కుల స్ఫూర్తితో సామాజిక అనచివేతకు వ్యతిరేకంగా ఎదరొడ్డి పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు ఫూలె అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు రావుల రాజు అన్నారు. సోమవారం స్థానిక మహత్మా జ్యోతిరావు ఫూలె 132వ వర్థంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టిపిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూణె నగరంలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన ఫూలె జాన్ స్టువర్ట్ మిల్, వాషింగ్‌టన్, శివాజి లాంటి వారి స్ఫూర్తితో మానవ హక్కుల కోసం విద్యా వ్యాప్తి కోసం, ఆనాటి బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని అణచడానికి ఫూలె కృషి చేశారని అన్నారు. 1848-52 మద్య కాలంలో సుమారు 18 పాఠశాలలు ఏర్పాటు చేసి శూద్ర బాలికలు చదువుకునే అవకాశం కల్పించిన ఫూలె మహిళలకు ఆరాధ్యుడని అన్నారు. 1873 సంవత్సరంలో గులాంగిరి అనే పుస్తకం రాశారని ఆయన గుర్తు చేశారు. అదే సంవత్సరం సత్యశోధక్ సమాజం ఏర్పాటు చేసిన ఫూలె స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం కృషి చేశారని అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం, శూద్రుల మద్యన సోదరభావం పెంపొందించడం కోసం కృషి చేసిన మహనీయుడని ఆయన అన్నారు. బ్రాహ్మణుల ఆదిపత్యాన్ని, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడారి వెంకటేష్, బట్టు రాంచంద్రయ్య, ఎంపిపి నరాల నిర్మల, కొత్త బాల్‌రాజు, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అరేందర్, కాంగ్రెస్ పట్టణ శాఖ అద్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్, బీసి నాయకులు సుర్వి శ్రీనివాస్, కాచరాజు జయప్రకాష్, వడిచర్ల కృష్ణ, సురుపంగ శివలింగం, పడిగల ప్రదీప్, కాదూరి అచ్చయ్య, తాడె రాజశేఖర్, సొల్లెటి గోవర్ధన్ చారి, ఉడుత రమేష్ గౌడ్, మాదాసు గోవర్ధన్, పోకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**గుండాల, నవంబర్ 28 ప్రభాతవార్త :**
ఇటీవల మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో విద్యుత్ షాక్‌తో చనిపోయిన గొర్రెల కాపరి రావుల మల్లేశం కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని బిజెపి రాష్ట్ర నాయకులు, పడాల ఫౌండేషన్ చైర్మన్ పడాల శ్రీను అన్నారు. సోమవారం ఆయన మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మరాఠి బీరప్ప, స్థానిక సర్పంచ్ రావుల మల్లేశం, నాయకులు వివాకర్‌రెడ్డి,



గంగాపురం రమేష్, చేడె నాగయ్య, కోడెల రవి, మిరియాల గోపయ్య, నోముల రాములు, పోతరబోయిన నవీన్, శ్రీకాంత్, నాగరాజు, మదుకర్‌రెడ్డి, నత్తి యాదగిరి, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిరావు ఫూలే 132వ వర్ధంతి

**అడ్డగూడూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :**
సామాజిక అభ్యుదయ వాధి విద్య, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలు నిర్మూలించడానికి నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయ సాధనకు కృషి చేయాలని బిసి రిజర్వేషన్ సాదన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం జ్యోతిరావు ఫూలే 132వ వర్ధంతి పురస్కరించుకుని అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనగారిన వర్గాలకు విద్యను అందించడం కోసం తనబార్యకు చదువు నేర్పించి చొలి మహిళా ఉపాద్యాయురాలిని చేసి అట్టడుగు వర్గాల మహిళలకు విద్యను అందించడానికి విద్యే ప్రధాన ఆయుదమని గ్రహించి జ్యోతిరావు ఫూలే సామాజిక దృక్పదంకు బడుగు, బలహీనుల కోసం ఆయన ఆరాటపడడం నేటి సమాజానికి ఆయన జీవితం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో



బిఆర్‌ఎస్‌ఎస్ జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పూజరి సైదులు గౌడ్, నారబోయిన వెంకటేశం, సామాజిక ఉద్యమకారులు బాలెంల పరుషరాములు, నాగులపల్లి బీరప్ప, వీరస్వామి, దామోదర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమయానుకూలంగా బస్సులు వెయ్యాలి

**అడ్డగూడూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :**
మండలంలోని బొడ్డుగూడెం స్టేజి వద్ద విద్యార్థులు రోడ్డుపై బైటాయించి ఆందోళన నిర్వహించారు. బడికి వెళ్లే సమయానికి స్టేజి వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపడంలేదని, సమయానికి ఆర్డినరీ బస్సులు రావడంలేదని, బడికి పోవాలంటే ఇబ్బందిగా మారుతుందని, ఈ రూట్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులే వేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆందోళన చేపట్టారు. గత 10 రోజుల నుండి బస్సులు ఎవ్వరూ ఆపకపోవడంతో పాఠశాలకు వెళ్లలేదని ఆవేధన వ్యక్తం చేశారు. బడికి పోవాలంటే సమయానికి బస్సులు రావాలని డిమాండ్ చేశారు. లేదా ఎక్స్‌ప్రెస్ బస్సులకు నిలిపే అవకాశం, పాసులు చెల్లుబాటు అవకాశం



కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిదులు చొరవచూపి బడికి వెళ్లే సమయానికి బస్సులు వచ్చేలా చూడాలని, తొర్రూర్, సూర్యపేట, యాదగిరిగుట్ట డిపోల మేనేజర్లు స్పందించి ఉదయం 8.30 గంటలకు ఈ రూట్‌లో ఆర్డినరీ బస్సులను వేయాలని విద్యార్థుల తల్లిద oడ్రులు సైతం డిమాండ్ చేశారు.

## ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేసే వైఖరి మానుకోవాలి

**అడ్డగూడూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :**
గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అట్టి ఆలోచనను, నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉపాధిహామి కూలీలకు సకాలంలో పనిచేసిన దినాలకు డబ్బులు చెల్లించకపోవడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరి అర్దమవుతుందని, అడ్డగూడూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెరాస మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఉపాధిహామి పథకంపై ఆదారపడి ఎంతోమంది ఉద్యోగులు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంటుందని, రోజువారి కూలీలు ఈ పథకం ద్వారా 100 రోజులైనా పని పొంది జీవితం కొనసాగించేవారు ఎందరో ఉన్నారని, ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికైనా సకాలంలో ఉపాధి కూలీలకు డబ్బులు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల, నవంబర్ 28 ప్రభాతవార్త :**
మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన మలిపెద్ది రాజిరెడ్డి, వనం ఎల్లమ్మ కుటుంబాలకు టిఆర్‌ఎస్ పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి, ఉపసర్పంచ్ పాలడుగు మల్లేశం, నాయకులు కోలుకొండ రాములు, కాషయ్య, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, మొగిలిపాక రవి తదితరులు పాల్గొన్నారు.



# కళాశాల విద్యార్థులు ఉన్నత విలువలు కలిగి ఉండాలి

**భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :**



కళాశాల విద్యార్థులు ఉన్నత విలువలు కలిగి ఆచరణాత్మకంగా ముందుకు సాగాలని యునిటి ఫార్మసి, పిజి కళాశాల చైర్మన్ కె.ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. భువనగిరి పరిధిలోని రాయగిరిలో సోమవారం యునిటి ఫార్మసి కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషద రంగంలో విజ్ఞాన పర్నితిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, అద్యాపకులు ప్రియాంక, పృధ్వీరాజ్, మహేష్, ఇస్మాయిల్, రాజీవ్, రవీందర్, శిరీష, నందిని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :**



ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాలలో సోమవారం 2000-03 విద్యా సంవత్సరం విద్యార్థులు బీస్ సాల్‌కే బాద్ ములాఖత్ అనే కాప్షన్‌తో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భువనగిరిలో నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మాజి ప్రిన్సిపాల్‌లు శేషసాయి, బుచ్చయ్య, తెలుగు అద్యాపకులు తూర్పు మల్లారెడ్డి, ఎకనామిక్స్ శేఖర్‌రెడ్డి, శ్రీహరి, అంజయ్య, జనార్ధన్, కృష్ణ, మిరియాల శ్రీనివాస్, దునుక సతీష్, బెజ్జాల మహేష్, నక్కల శ్రీనివాస్, స్వేతారెడ్డి, పునిత, మీన, స్వప్నారెడ్డి, నిర్మల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును పరిశీలించిన



## మున్సిపల్ చైర్మన్

**భువనగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త :**
పట్టణంలోని 15వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల కింద వేసిన బిటి రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేస్తామన్నారు. ఇట్టి

## స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :*



పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995-96 10వ తరగతి విద్యార్థులు స్నేహితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల మరణించిన బింగి బాలకృష్ణ, పోతగల్ల నర్సింహ, కొయ్యడ సత్యనారాయణ, చుక్క నర్సింహ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేరాల ప్రకాష్, చింతల రామకృష్ణ, తంతరపల్లి రమేష్, చిలువేరు లక్ష్మణ్, ముదిగొండ లింగస్వామి, బిట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

*మోటకొండూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో అయ్యప్ప సన్నిదానంలో మండల దీక్ష చేస్తున్న అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం దొంతిరి నీరజా నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రారంభించారు. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బాస్కరుని రఘునాధరాజు కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అయ్యప్ప సేవా సమితి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్పస్వామి సన్నీదానంలో మాజి సర్పంచ్ బుగ్గ శ్రీశైలం మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు బచ్చ శ్రీశైలం, వెంకట్‌మల్లేశ్ యాదవ్, నాగేశ్వర్‌రావు, అనంతుల నవీన్‌రెడ్డి, వంశిధర్‌రాజు, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, మానగల్ల విక్రం, మల్గ గౌరయ్య, రత్నంరాజు, వినోద్‌కుమార్, అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

*మోత్కూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :*



ప్రతీ సోమవారం శ్రీ భవాణి రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవస్థాన కమిటి ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న అన్నదాన కార్యక్రమాన్ని అవిశెట్టి ఉమా, కొమురయ్య దంపతుల సౌజన్యంతో మోత్కూర్ ఎస్సై జానకీరాం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ సోమవారం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. రోజు రోజుకు ఆలయానికి భక్తులు సందర్శించడం పెరుగుతుండడంతో ఆలయ కమిటి చైర్మన్ గుండెగోని రాంచంద్రుగౌడ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అవిశెట్టి ఉమా కొమురయ్య దంపతులను ఆలయ కమిటి ఆద్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి, కోల శ్రీనివాస్, బొల్లెపల్లి సీతయ్య, మొరిగాల శ్రీను, ఉయ్యాల అంజయ్య, మర్రి ఆనందం, బండెల రవి, భక్తులు గౌరు శ్రీనివాస్, నిలిగొండ సైదులు, రంగయ్య, జలెందరాచారి, అన్నెపు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

*మోత్కూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, బీసి రిజర్వేషన్ సాదన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ పూలే విగ్రహానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసి రాజకీయంగా, సామాజికంగా ఎంతో మనోస్త్యైర్యాన్ని నింపిన వ్యక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గుండెగోని రాంచంద్రుగౌడ్, బోళ్ల హనుమంతు, ఎడ్ల శ్రీనివాస్, గాదె వెంకటేశ్వర్లు, కారుపోతుల శ్రీనివాస్, మందుల మల్లేశం, బత్తిని ప్రభాకర్, రాచకొండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, నవంబర్ 28 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రం నుండి పర్వతాధిరోహకురాలు అన్వితా రెడ్డికి బీబీనగర్ జెడ్పిటిసి గోలి ప్రనితా పింగల్‌రెడ్డి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి ద్వారా అందజేశారు. భువనగిరి పట్టణానికి చెందిన పడమటి అన్వితా రెడ్డి గత మార్చ్ నెలలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ రాష్ట్రం భువనగిరి ప్రాంతానికి ఎనలేని పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిందని ఈ సందర్భంగా కొనియాడారు. నేపాల్‌లోని మౌంట్ ఎల్బర్స్‌ని అధిరోహించిన మొట్టమొదటి భారతీయురాలిగా చరిత్ర సృష్టించిందని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని అత్యున్నతమైన పర్వతాలు అధిరోహించేందుకు కావాల్సిన ఆర్థిక అవసరాలు తీరేందుకు జిల్లా కలెక్టర్ కోరిక మేరకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి తన మిత్రులు సువర్ణ గృహ ప్రాజెక్టు యాజమాన్య రూ.3 లక్షలు, హరి ఇంఫ్రా ప్రాజెక్టు యాజమాన్యం రూ.2 లక్షల సహకారంతో మొత్తం రూ.5 లక్షలను కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా అన్వితా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు.

## వడ్డెర్లను బిసి జాబితా నుండి తొలగించి ఎస్టిల్లో చేర్చాలి

*మోటకొండూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :*

తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటీ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండలంలో వడ్డెర్లను బిసి జాబీతా నుండి తొలగించి ఎస్టిల్లో చేర్చాలని మండల కేంద్రంలోని తహశీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, రాపోలు ఎల్లయ్య, పల్లపు సత్తయ్య, పాల్గొన్నారు



## సిడబ్ల్యూసి నెంబర్‌కు అవార్డు ప్రధానం

*గుండాల, నవంబర్ 28 ప్రభాతవార్త :*



కాళోజి నారాయణ జయంతిని పురస్కరించుకుని హన్మకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కాళోజి సేవా పురస్కార అవార్డుల పంపిణిలో సిడబ్ల్యూసి నెంబర్ కునగల్ల మల్లేశంను ఘనంగా సనా్మనించి అవార్డును ప్రధానం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మల్లేశంను అభినందించారు. ఈ అవార్డును వల్లూరి ఫౌండేషన్ నిర్వహకులు వివిల్ శ్రీనివాస్, సినీనటి గీతాసింగ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 132వ వర్ధంతి

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :*

బహుజన కోవిదుడు భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే 132వ వర్ధంతిని బిఎస్‌పి మండల అధ్యక్షులు తప్పెట అంజనేయులు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ కొండమడుగు రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ కోసం బీసి, మహిళల రిజర్వేషన్‌ల కోసం ప్రవీణ్‌కుమార్ ఆద్వర్యంలో తెలంగాణలో పోరాటాలు కొనసాగించడానికి బహుజనులు ఏకం కావాలన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల గణేష్, వడ్డెపల్లి యాదగిరి, ఉపెందర్, పంతంగి బాలకృష్ణ, కొండమడుగు బాస్కర్, సుభాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగంటి కృష్ణ మరణం పార్టీకి తీరనిలోటు

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :*



పురపాలక కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పోచంపల్లి సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ మరణం పార్టీకి తీరని లోటని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ అన్నారు. సోమవారం కృష్ణ మృతి పట్ల అతహార్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మరణం తీరనిలోటన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుబూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశ్, కరకాల రమేష్, లింగాచారి, మండల అధ్యక్షులు శ్రీనివాస్, సాయినివాస్, వాహెద్, వసీం, ఆదిల్ ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*మోటకొండూర్, నవంబర్ 28 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని ఖదిరేనిగూడెం గ్రామానికి చెందిన సిరిపురం మల్లమ్మకు రూ.60 వేల సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును సర్పంచ్ వేముల పాండు ఆద్వర్యంలో సోమవారం కుటుంబ సభ్యులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేముల విట్టల్, కోమటిరెడ్డి బిక్షమ్మ, నాయకులు వేముల జ్యోతి, జెట్ట నరేందర్, సత్యనారాయణ, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపు భూముల్లో వెలిసిన గుడిసెలు

**సీపీఐ నాయకులకు ఆధ్వర్యంలో పేద ప్రజల తిరుగుబాటు**

*ధర్మసాగర్ నవంబర్ 28(ప్రభాతవార్త):*
మండలంలోని పెద్దపెండ్యాల గ్రామ శివారులో ఉన్న సర్వేనంబర్ 898.1లో గల 21ఎకరాల 33గుంటల ప్రభుత్వ భూమిలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నిరుపేద ప్రజలు గుడిసెలు వేసుకున్నారు. విషయం తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వందల సంఖ్యలో అక్కడికి చేరుకుని వారు సైతం గుడిసెలు వేసి ఆక్రమించు కుంటున్నారు. ఈ ప్రజల పోరాటానికి సీపీఐ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు

*జనగామ టౌన్, నవంబరు28 (ప్రభాతవార్త :*
అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. మహాత్మా



జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా సోమవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మాచర్ల బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని, అంటరానితనాన్ని ఎండగట్టిన గొప్ప సంఘసంస్కర్త సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షులు గన్ను కార్తిక్, ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, వెంపటి అజయ్, మల్లేష్, గంగరాజు దినేష్, ఈశ్వర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన పోలీసులు

*జనగామ టౌన్, నవంబరు28 (ప్రభాతవార్త :*
పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి బాధితుడికి అప్పగించినట్లు సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బాధితుడు, పోలీసులు తెలిపిన



వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన మిద్దెపాక సిద్దులు సెప్టెంబరు 29వ తేదీ నాడు జనగామ బస్టాండ్ సమీపంలో తన సెల్‌ఫోన్ (వోప్పో ఎఫ్9 స్మార్ట్‌ఫోన్)ను పోగొట్టు కున్నట్లు తెలిపారు. టెక్నాలజీ సాయంతో తిరిగి ఆ సెల్‌ఫోన్‌ను సోమవారం సీఐ శ్రీనివాస్ బాధితుడికి అప్పగించడమే కాకుండా ఈవిషయంలో ప్రతిభ కనబర్చిన పోలీస్‌కానిస్టేబుల్ ఐ.సురేష్, జి.రమేష్‌లను సీఐ శ్రీనివాస్ అభినందించారు.

## ఆన్‌లైన్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

*లింగాలఘణపురం, నవంబరు28 (ప్రభాతవార్త :*
ఆన్‌లైన్ మోసాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సీతారాం సూచించారు. లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో సోమవారం సాయంత్రం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా చేసిన వాహనాల తనిఖీలలో లైసెన్స్‌లు లేని, నెంబర్‌ప్లేట్లు లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ సీతారాం హాజరై మాట్లాడుతూ సైబర్‌క్రైం నేరాలు, రోడ్డుభద్రత నియమాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రజలు తమ ఫోనుకు వచ్చే అనవసరమైన లింకులు, మెసేజ్‌లు గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలపట్ల మోసపోతే వెంటనే 1930కు కాల్‌చేసి తెలుపాలన్నారు. మోటారుసైకిళ్లపై తిరిగే ప్రతీ ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి రావాలని, డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. చెడువ్యసనాలపై గుట్కా, మాదకద్రవ్యాలు, జూదం వంటివాటికి దూరంగా ఉండాలని హితవుపలికారు. కార్యక్రమంలో సీఐలు సంతోష్, రాఘవేందర్, ఎస్ఐలు వినయ్, ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్డెర్లను ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలి

*బచ్చన్నపేట, నవంబరు28 (ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలోని వడ్డెర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తమకు రావాల్సిన న్యాయబద్దమైన హక్కులకోసం వారు డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా బచ్చన్నపేటమండల కేంద్రంలో తెలంగాణ వడ్డెరసంఘం



అండ్ చారిటబుల్ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి అయిల మల్లు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు శివరాత్రి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు మధుకర్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రాజనర్సయ్య తహసీల్దార్ వినయలతకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ వడ్డెరలను బీసీనుంచి తొలగించి ఎస్టీలో చేర్చాలని, వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటుచేసి చైర్మన్‌ను నియమించాలని, కార్పోరేషన్‌కు వేయికోట్ల నిధులు ఇవ్వాలన్నారు. వడ్డెర్లకు బండ క్వారీలపై ఐరవైశాతం హక్కులను కల్పించాలని, కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం అందించాలన్నారు. అలాగే నామినేటెడ్ పదవులను వడ్డెరలకు కేటాయించాలని, ప్రతీ జిల్లాకేంద్రంలో వడ్డెర కమ్యునిటి హాల్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లను వివరించారు.కార్యక్రమంలో మండల వడ్డెరసంఘం అధ్యక్షులు దండుగుల రాజు, నాయకులు శివరాతి బాల ఎల్లయ్య, శివరాత్రి మల్లయ్య, బాలరాజు, నరేష్, చిన్నమల్లయ్య పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ వరంగల్1 డిపోమేనేజర్‌ను కలిసిన టీఆర్‌ఎస్‌వీ నాయకుడు

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు28 (ప్రభాతవార్త :*
తెలంగాణరాష్ట్ర రవాణాసంస్థ టీఎస్ ఆర్‌టీసీ వరంగల్1 డిపో మేనేజర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ పి.శ్రీనివాసరావును తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం టీఆర్‌ఎస్‌వీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి నాయక్ డిపోమేనేజర్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చిరంజీవినాయక్ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో ఆర్‌టీసీ సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు దూరప్రాంతాల నుంచి రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌరకయం లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని, వారు పాఠశాలకు రావాలంటే ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేస్తు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అన్నిగ్రామాలకు రూట్‌సర్వే చేయించి బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంను కోరారు.



## గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలి

*పాలకుర్తి, నవంబరు28 (ప్రభాతవార్త :*
గొల్లకురుమలకు గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్



అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం ముందుగా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఐలేష్ మాట్లాడుతూ గొల్లకురుమలకు జీవో 559, 1016లను పూర్తిస్థాయిలో అమలు పరచాలని గొర్రెలకు ఉచితంగా బీమాపథకం చేపట్టాలని, ప్రమాదవశాత్తు గొర్రెలకాపరి మరణిస్తే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, 50సంవత్సరాలు నిండిన గొర్రెలకాపరులకు నెలకు మూడువేల రూపాయలు పింఛన్ ఇవ్వాలన్నారు. డిగ్రీ చదివిన గొల్లకురుమ పిల్లలకు రూ.30లక్షలు ఎలాంటి ష్యూరిటీ లేకుండా లోన్‌సౌకర్యం కల్పించి గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జి.రమేష్, సత్యేంద్ర సోమన్న, లింగన్న, యుగేందర్, వెంకన్న, కొంగరి ఐలోని బిక్షపతి, తొడుసు దామోదర్, శ్రావణ్‌భాస్కర్, వెంకటేశ్వర్లు, రమేష్‌రాజా, గజ్జెల్లి వెంకన్న, నీరటి చంద్రయ్య, పులి గణేష్, ఘణపురం ఎల్లయ్య సాంబయ్య పాల్గొన్నారు.

## 30న జరిగే రైతుమహాధర్నాను విజయవంతం చేయాలి

*పాలకుర్తి, నవంబరు28 (ప్రభాతవార్త :*
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జంగారాఘవరెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మండలకాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ



పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్, రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయ సమస్యలపై జరుగుతున్న అక్రమాలను వెంటనే అరికట్టాలని కోరారు. రాష్ట్రంలో పేదలకు పంచిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు టీఆర్‌ఎస్‌పార్టీకి తగిన బుద్దిచెబుతారని అన్నారు. సమావేశంలో పార్టీనాయకులు భార్గవ్, చిలువేరు పెంటయ్య, ఆదినారాయణ, భాస్కర్, బైకాని ఐలేష్,మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముఖి పోటీల్లో ప్రతిభ కనబరిచిన కస్తూర్బా విద్యార్థులు

*స్టేషన్‌ఘన్‌పూర్ నవంబరు28 (ప్రభాతవార్త :*
జనగామ జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని కస్తూర్బా విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అందులో పదవ తరగతి విద్యార్థిని ఎస్.శ్రావ్యశ్రీ, 9వ తరగతికి చెందిన శ్వేత, 8వ తరగతికి చెందిన వి.స్వాతిశ్రీ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈసందర్భంగా సోమవారం గైడ్ టీచర్ జి.సుధా, స్పెషల్ ఆఫీసర్ డి.రేణుక, బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మద్దిరాల, నవంబర్ 28, ప్రభాతవార్త:



మండలంలోని మామిడ్ల మడవ గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ రజాక్ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల దగ్గర పడుతున్న సందర్భంలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని, అదేవిధంగా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, గ్రామంలో బూత్ కమిటీల భాగంగా ప్రతి పది కుటుంబాలకు ఒక్క సభ్యుని ఇంచార్జిగా ఎన్నుకొని, ఆ దిశగా వారు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగోత్ కోమలి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లు కళింగ రెడ్డి, మండల యువజన నాయకులు మల్లు ఉపేందర్ రెడ్డి, పాలబిందెల శ్రీను, నాయకులు వాసంపల్లి మురళీధర్ రెడ్డి, కొంపెల్లి లింగమల్లు, గణేష్, మహేశ్, నవిలే మల్సూర్,అంగోత్ జలెందర్, రమేష్, శ్రీను అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వాతంత్ర అమృత్యోత్సవాలను విజయవంతం చేయండి

ఆలేరు టౌన్, నవంబర్ 28, ప్రభాతవార్త:



స్వాతంత్ర అమృత్యోత్స వాలను విజయవంతం చేయాలని శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ అన్నారు. సోమవారం స్థానిక రామకృష్ణ స్కూల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. యువ సమ్మేళన ఈ నెల 29న ఏఎన్ఆర్ గార్డెన్ ఆవ రణలో జరిగే నియోజకవర్గంలోని ఆలేరు, రాజపేట, మోట కొండూరు, ఆత్మకూరు, గుండాల, తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూరు, అడ్డగూడూరు మండలాల నుండి యువకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. తెలంగాణ సంస్థానంలో నిజమైన వారోత్స వాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బి కృష్ణ, నాగరాజు, మాధవరెడ్డి, రవి, మండల నాయకులు పత్తి రాములు, తోట మల్లయ్య, దూడల వెంకటేష్, వెంకట్ రెడ్డి,కాంతుల శంకర్, భాను, అఖిల్, అభిరామ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా శంకరమంచి

తుంగతుర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త:



ఈ నెల 27న హుజూర్నగర్లో నిర్వహించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలో మండల కేంద్రానికి చెందిన రవీందర్ శర్మ(మన తెలంగాణ) జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు ఈ సందర్భంగా రవీందర్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో టియుడబ్ల్యూజె జర్నలిస్ట్ సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు జిల్లాలో ఉన్న పత్రికా విలేకరుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి జిల్లా రాష్ట్ర నాయకత్వంతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికే టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘం అనేక సమస్యలను పరిష్కరించిందని ముందుందు మరింత పోరాటపట్టినతో సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక అయ్యేందుకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి అలాగే సహచర పత్రికా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తూ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

### : పల్లె సంతోష్ గౌడ్

రాజాపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:

రాజపేట మండలం రఘునాథపురం గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరికలు దృష్టిలో పెట్టుకొని ఒకింతైన అభద్రత భావానికి లోనై చేరికలను అడ్డుకోవడానికి మాత్రమే అత్యవసర సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగిందని రాజపేట మండలం టిఆర్ఎస్వి అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ అన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ . కొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అని చెప్పుకునే వారు మాట్లాడుతూ రఘునాథపురం గ్రామం నుండి కేవలం ఆరుగురు మాత్రమే పార్టీని వీడారని తప్పుడు ప్రచారం చేసు కుంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని, క్యాంపులు నిర్వహించి బ్రతిలాడి పార్టీలో చేర్చుకోవాల్సిన దుస్థితి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి లేదని స్పష్టం చేశారు నియోజకవర్గంలో



ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేవలం నాయకత్వాన్ని బలపరచడానికి మాత్రమే పార్టీలో చేరడం జరిగిందని అంతే కాకుండా రఘునాథపురం గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడిన నాయకులను సూటిగా ప్రశ్నిస్తూ ఇప్పటివరకు గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎన్ని కోట్ల నిధులు విడుదల చేశారనే విషయంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు గ్రామంలో రెండు పర్యాయలు ప్రజా ప్రతినిధిగా ఎంపికై తట్టెడు మట్టి తీయని నాయకులు కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉందని పదవిని కేవలం వ్యక్తిగత లాభర్జన కోసం వాడుకునే వారు ఏనాడు గ్రామంలోని పద్మశాలి సమస్యల గురించి గానీ వారి బాధల గురించి గానీ ఏ వేదిక పైన మాట్లాడని నాయకులు ఈరోజు మాట్లాడడంలో ఆంతర్యం ఏమిటని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని ఉన్నారు. దింగలు పడ్డాక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా నాలుగు రోజుల క్రితం చేరికలు జరిగితే ఎందుకు మరుసటి రోజు ఈ నాయకులు మాట్లాడలేదని ప్రశ్నించారు గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా అని ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని పనికిమాలిన పసలేని విమర్శలు మానుకొని ప్రజా సమస్యల గురించి పనిచేయాలని ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

## నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలి

తుంగతుర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త:

మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారులకు పంపిణీ చేయవలసిన చేప పిల్లలను సకాలంలో పంపిణీ చేయడం లేదన్నారు. పంపిణీ చేయవలసిన చేప పిల్లలు 40 ఎంఎం పరిమాణం ఉండవలసి ఉండగా నేడు పంపిణీ చేసే చేప పిల్లలు 15 నుంచి 18 ఎం ఎం పరిమాణంలో ఉండడం ఏంటి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్టే ఒక ప్యాకెట్ లో 2000 చేప పిల్లలు ఉండడం కాదు కదా అందులో 500 చేప పిల్లలు మాత్రమే ఉండడం లేదని అందులో సగం చేప పిల్లలు చనిపోయి ఉండడం దారుణం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టర్ లతో కొందరు అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై మరియు మత్స కారుల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాసిరకం చేప పిల్లల పంపిణీ చేసిన సంబంధిత కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కోటి 60 లక్షల పైచిలుకు చేప పిల్లలు పోయాల్సి ఉండగా ఇప్పటివరకు 727 చెరువుల్లో కనీసం వంద చెరువులలో కూడా పూర్తిగా చేప పిల్లలను వదిలిన చరిత్ర లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గాజుల మహేందర్ గారు, బీజేవైఎం మండల అధ్యక్షులు నారాయణ దాస్ నాగరాజు గారు, బీజేవైఎం జిల్లా నాయకులు బండి నవీన్, ఉప్పుల కుమార్, పోలేటి లతీఫ్ ,, కొండా మహేష్, కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే చూపిన బాటలో పయనించాలి

### : బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజపేట, నవంబర్ 28, ప్రభాతవార్త:

భారతదేశంలో సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ధార్మనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో పయనించాలని బహుజన సమాజానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ పిలుపు నిచ్చారు. పూలే మహనీయుని 132వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం రాజపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పలు రాజకీయ పక్షాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పాల్గొని పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్



మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం, సామాజిక సమానత్వం కోసం, స్త్రీ విద్య కోసం రాజీలేని పోరాటం కొనసాగించిన జ్యోతిరావు పూలే జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయం అన్నారు. వితంతు పునర్వివాహాల కోసం, బాల్య వివాహాల నిర్మూలన కోసం పాటు పడుతూ సాంఘిక దురాచారాల నుండి స్త్రీలకు విముక్తి కలుగ జేసిన మహానుభావుడు పూలే ఆశయాలను భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. భారతదేశంలో సామాజిక ఉద్యమాలకు నాంది పలికిన పూలేకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, ఓయు జెఏసి నాయకులు మోత్కుపల్లి రాజు, ఎన్ఆర్ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున, బీసీ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, విద్యావంతుల ఫోరం నాయకులు బల్ల దామోదర్, వివిధ సంఘాల నాయకులు బద్రి నారాయణ, పాముకుంట గణేష్, డాక్టర్ జ్ఞానేందర్, సంపత్, లక్ష్మణ్, లవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ అందరి బాధ్యత

పెన్‌పహాడ్ ,నవంబర్ 28, ప్రభాతవార్త:

బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ తూముల శ్వేత సురేష్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు బాల హక్కుల పరిరక్షణ లో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, యువకులు, మహిళలు ,భాగస్వాములు కావాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా బాల పరిరక్షణ జిల్లా ప్రతి నిధులు శ్రీలక్ష్మి , కిరణ్ మాట్లాడుతూ బాల కార్మిక నిషేధ చట్టం ,బాల్యవివాహాల నిర్మూలన చట్టం, పిల్లల టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ





కమిటీ సభ్యులు ప్రతినెల సమావేశాలు నిర్వ హించాలన్నారు. అనంతరం వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మైలారపు వెంకన్న కీత వీరేందర్, వార్డు సభ్యులు దండంపల్లి నర్సమ్మ, నెమ్మాది లింగయ్య, గ్రామ పోలీసు అధికారి లక్ష్మణ్, ఏఎన్ఎం వీరమ్మ ,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఒగ్గు సోమన్న, మేరెడ్డి వెంకట్ రెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు గుండపునేని ఊర్మిళ, ఊరుకొండ సుజాత, గ్రామ పెద్దలు నంబి వెంకటేశ్వర్లు యూత్ యువజన సంఘం నాయకులు ఒగ్గు గోపి, మహిళా సంఘం సభ్యులు ఒగ్గు సుధా, నీలకంఠం సరస్వతి, ఆశ కార్యకర్తల గూడపూరి కవిత తదితరులు పాల్గొన్నారు.